నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం 5 మే 2023

మేడే వారోత్సవాల్లో భాగంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డేను పురస్కరించుకొని సంగారెడ్డిలో మే 1 నుండి 7 వరకు మేడే వారోత్సవాల్లో భాగంగా గురువారం పోతిరెడ్డిపల్లిలో క్రికెట్ టోర్నమెంట్‌ను సీఐ శివలింగం, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికులు రోజు పనిచేస్తూ ఒత్తిడికి గురవుతుంటారని.. ఇలాంటి ఆటలపోటీలు నిర్వహించడంతో ఉల్లాసంగా గడపడానికి బాగా అవకాశం ఉంటుందన్నారు. కార్మికుల్లో ఐక్యతను కూడా పెంచుతుందని.. ఇలాంటి పోటీలు భవిష్యత్తులో నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు, మే డే వారోత్సవాల ఉత్సవ కమిటీ సభ్యులు సురేష్, ప్రవీణ్, కొండల్ రెడ్డి, యాదగిరి, శ్రీధర్, బాబురావు కార్మికులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలపై తేనెటీగల దాడి



నవతెలంగాణ-ఝరాసంగం

ఉపాధి హామీ కూలీలపై తేనెటీగలు దాడి చేసిన ఘటన మండల పరిధిలోని బీదెక్కన్న గ్రామంలో గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉపాధి హామీ పనుల్లో భాగంగా గ్రామంలోని వాటర్ ట్యాంక్ వద్ద సుమారు 100 మంది కూలీలు గురువారం పనులు చేస్తున్నారు.అయితే ఒక్కసారిగా వారిపై తేనెటీగలు దాడి చేశాయి. దీంతో కూలీలు పరుగులు తీశారు. కొంత మంది గ్రామంలోకి వెళ్ళగా మరికొంతమంది పంటపొలాల్లోకి వెళ్ళారు. నర్సప్ప, రవి, సుజాత, శోభమ్మ, తుల్జమ్మలపై తేనెటీగలు దాడి చేయగా.. వారిని చికిత్స నిమిత్తం ఝరాసంగం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వీరిలో కొంత మంది పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

హుస్నాబాద్ అభివృద్ధికి అడుగులు

- డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీ • పెండింగ్ ఇళ్లను నిర్మించాలని డిమాండ్
- నియోజవకవర్గంలో... పీజీ, టీటీసీ, కేంద్రీయ, నవోదయ విద్యా సంస్థల అవసరం
- గౌరవెల్లి నీళ్లు పారేందుకు కాల్వలు తవ్వలే •గండిపల్లి ప్రాజెక్టు పనులు చేపడితే అదనపు సాగు
- మండల కేంద్రాలు, గ్రామాల్లో రోడ్లు మెరుగవ్వలే •కేటీఆర్ పర్యటనతో నియోజకవర్గానికి వరాలిస్తరనే చర్చ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



హుస్నాబాద్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందేందుకు అవసరమైన నిధులివ్వాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, మున్సిపల్ శాఖలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కేటీఆర్ శుక్రవారం నియోకజవర్గంలో పర్యటించనున్నారు. కీలక మంత్రిగా ఉన్న కేటీఆర్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి కొన్ని వరాలు ప్రకటించాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికే కొనసాగుతున్న అభివృద్ధి పనులతో పాటు ఇంకా జరగాల్సిన పనుల్ని కూడా చేపట్టాలని వివిద రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. హుస్నాబాద్ నియోజకవర్గం సిద్దిపేట జిల్లాలో కలిపాక మరింత అభివృద్ధి చెందుతుందని బావించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, ఆర్థిక మంత్రి హరీష్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో కలుస్తున్నం దున అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందిన సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల మాదిరి హుస్నాబాద్ కూడా మారుతుందని ఆశపడ్డారు. పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతున్నప్పటికీ స్థానిక ప్రజలు ఆశించిన మేరకు ఫలితాలు రాలేదనే అభిప్రాయం ఉంది. ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. ఇంకా అదనపు నిధులు రాబట్టడం, పెండింగ్ పనుల్ని వేగవంతంగా పూర్తి చేయడం ద్వారా నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసినవారవుతారు.

కేటీఆర్ పర్యటన నేపథ్యంలో..

మంత్రి కేటీఆర్ హుస్నాబాద్ నియోజకవర్గంలో పర్యటించను న్నారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, డిగ్రీ కళాశాల ఇతర అభివృద్ధి పనుల్ని ప్రారంభించనున్నారు. సీఎం తర్వాత కీలకంగా వ్యవహరిస్తున్నం దున కేటీఆర్ పర్యటన సందర్భంగా నియోజకవర్గంలో జరగాల్సిన పలు అభివృద్ధి పనులపై చర్చ జరుగుతుంది. ముఖ్యంగా సాగునీటి వనరుల్ని వృధిలోకి తీసుకురావాలని రైతాంగం కోరుతుంది. గౌరవెల్లి ప్రాజెక్టు 90 శాతం పూర్తయినందున పొలాలకు సాగునీరు పారేందుకు అవసరమైన పంట కాల్వలు తవ్వే పనులు పూర్తవ్వలేదు. ఇంకొంది మందికి నష్టపరిహారం అందలేదు. 2007లో శంకుస్థాపన చేసిన గండిపల్లి ప్రాజెక్టు పనులు ఇప్పటికీ మొదలు కాలేదు. రద్దు అయిన తోటపల్లి రిజర్వాయర్ కింద భూములిచ్చిన రైతులకు తిరిగి భూములిచ్చి న్యాయం చేయాలని కోరుతున్నారు. విద్యా పరంగా అభివృద్ధి చెందేందుకు నియోజకవర్గంలో పీజీ, టీటీసీ, మెడికల్ కళాశాలలు అవసరముంది. నాణ్యమైన విద్య కోసం కేంద్రీయ, నవోదయ విద్యా సంస్థల్ని కూడా మంజూరు చేయాలని విద్యార్థులు కోరుతున్నా రు. రవాణా సదుపాయం మెరుగయ్యేందు కు హుస్నాబాద్ నుంచి ఆయా మం డల కేంద్రాలకు వెళ్లే రోడ్లు, ప్ర ధాన గ్రామాలకు పోయే రో డ్లను మరింత అభివృద్ధి చేయాలని కోరుతు న్నారు. కోహెడ్-హుస్నాబాద్ రోడ్డు అధాన్నంగా ఉన్నందున మరమ్మతులు చేయాలి. ఇళ్ల స్థలాల సమస్య తీవ్రంగా ఉంది. బీమదేవరపల్లి, సైదాపూర్, ఎల్కకుర్తి మండలాల్లోని పలు ప్రాంతాల్లో నిరుపేదలు గుడెసలు వేసుకుని పోరాడుతున్నారు. వారందరికీ ఇళ్ల స్థలాలివ్వాలని కోరుతున్నారు. కేటీఆర్ పేదలకు ఇళ్ల స్థలాలిచ్చే విషయంలో ప్రకటన చేయాలని నిరుపేదలు కోరుతున్నారు. డబుల్‌బెడ్ రూం ఇళ్ల విషయంలోనూ అనర్హుల పేర్లు ఉన్నాయనే పిర్యాదులున్నందున విచారించి అర్హులకివ్వాలని కోరుతున్నారు. నియోజకవర్గానికి మంజూరైన 665 ఇళ్లకు గాను 265 ఇళ్ల నిర్మాణమే జరుగుతుంది. ఇంకా 400 ఇళ్ల పనుల్ని కూడా పూర్తి చేసి పేదలకివ్వాల్సి ఉంది. సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల నియోకవర్గాల్లో 4 వేల డబుల్‌బెడ్ రూం ఇళ్లు నిర్మించి పేదలిచ్చినట్లుగానే హుస్నాబాద్‌లోనూ ఇళ్లు ఇవ్వడం ద్వారా పేదలందరికీ స్వంత ఇళ్లు అందే అవకాశముంటది. ఎల్లమ్మ చెర్వును మినీ ట్యాంక్ బండ్ చేసే ప నులు అసంపూర్తిగా ఉన్నాయి. పెండింగ్ పనుల్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సి ఉంది. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. ఎన్నికల్లో చెప్పినందున నియోజకవర్గంలో వివిద కంపెనీలు పెట్టేందుకు ఐటీ మంత్రి కేటీఆర్ చొరవ తీసుకోవాలని యువత కోరుతోంది.

నియోకజవర్గ అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం
మల్లేశం, సీపీఐ రాష్ట్ర సమితీ సభ్యులు



నియోజవర్గ అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం జరుగుతుంది. కరీంనగర్ నుంచి సిద్దిపేట జిల్లాలో కలిపాక అభివృద్ధి ఆశించినంతా ఏమీ జరగలేదు. ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. చాడ వెం

కటరెడ్డి చొరవతో మూడు ప్రాజెక్టులను మొదలు పెడితే ఒక టి రద్దు కాగా మరోటి ఇప్పటికీ మొదలు కాలేదు. గౌర వెల్లి నిర్వాసితులకు న్యాయం చేయాలి. రోడ్లు, విద్యా సంస్థలు మరింత అభివృద్ధి చెందాలి. కేటీఆర్ నియోజవర్గ అభివృద్ధి కోసం నిధులివ్వాలి. పెండింగ్‌లో ఉన్న పనుల్ని వెంటనే పూర్తి చేయాలి. పేదలకు ఇళ్ల స్థలాల్ని వెంటనే పంపిణీ చేయాలి. డబుల్ ఇళ్లను అర్హులకు ఇవ్వాలి.

ఢిల్లీలో ముఖ్యమంత్రిని కలిసిన నాయకులు



నవతెలంగాణ ములుగు

ఢిల్లీలోని వసంత్ విహార్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. గురువారం మధ్యాహ్నం 1.05 గంటలకు పార్టీ అధినేత కేసీఆర్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అమ్మవారికి పూజలు చేసిన అనంతరం మొదటి అంతస్తులోని తన ఛాంబర్‌లో పార్టీ అధ్యక్షుడి హెూదాలో కేసీఆర్ ఆసీనులయ్యారు. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన పలు ఫైల్స్‌పై కేసీఆర్ సంతకాలు చేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు జుపియర్ పాషా ముఖ్యమంత్రి కెసిఆర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నేడు హుస్నాబాద్‌కు మంత్రి కేటీఆర్





- 50 వేల మందితో భారీ బహిరంగ సభ
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్
- గులాబీమయమైన హుస్నాబాద్

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ, పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ, శంకుస్థాపనలు చేసేందుకు ఐటీ, పరిశ్రములు, మున్సిపల్ శాఖల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు శుక్రవారం తొలిసారిగా హుస్నాబాద్ రానున్నారు. దీంతో హుస్నాబాద్ గులాబీ జెండాలు, తోరణాలు, ఫ్లెక్సీలతో గులాబీ మయమైంది. మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ బహిరంగ సభ ఏర్పాట్లను గురువారం పర్యవేక్షించారు. 50 వేల మంది పైగా జనాన్ని నియోజకవర్గం నలు మూలల నుండి తరలివచ్చేందుకు, జన సమీకరణకు విస్తృత ఏర్పాట్లు చేశారు. మొదటిసారి హుస్నాబాద్ కు వస్తున్న మంత్రి కేటీఆర్ కు ఘన స్వాగతం పలికేందుకు హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ నాయకత్వంలో గులాబీ పార్టీ శ్రేణులు సన్నద్ధం అయ్యాయి. ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపన కార్యక్రమాలవద్ద ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ఇప్పటికే రెండు సార్లు సంబంధిత ప్రదేశాలు సందర్శించి అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. కేటీఆర్ తో పాటు పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సభకు ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలకు హాజరుకానున్నారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్ తనయుడు యువనేత ఇంద్రనీల్ వొడితల గురువారం హుస్నాబాద్ పట్టణంలో పర్యటించి యూత్, విద్యార్థి నాయకుల్లో ఉత్సాహం నింపారు. కేటీఆర్ సభా స్థలి వద్ద ఏర్పాట్లు పర్యవేక్షించారు.

మంత్రి కేటీఆర్ పర్యటన వివరాలు

- ఉదయం 10-00 గంటలకు మంత్రి కేటీఆర్ హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ నుండి నేరుగా స్థానిక ఇండోర్ స్టేడియం వద్దకు చేరుకుంటారు.
- 10-30 గంటలకు రూ. కోటి వ్యయంతో నిర్మించిన ఇండోర్ స్టేడియం కు ప్రారంభోత్సవం,ఆలాగే రూ. 2.25 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవనాన్ని ప్రారంభిస్తారు. రూ. కోటి వ్యయంతో నిర్మించిన ఎస్టీ బాలికల హాస్టల్ ను ప్రారంభిస్తారు. రూ. 16 కోట్ల 46 లక్షల వ్యయంతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు ప్రారంభోత్సవం చేస్తారు .
- ఉదయం 11-00 గంటలకు : రూ. రెండుకోట్ల వ్యయంతో నిర్మించిన ఉపాధ్యాయ శిక్షణ భవనాన్ని ప్రారంభిస్తారు. తదనంతరం రూ. 10లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానను గోడంగడ్డలో ప్రారంభిస్తారు.
- ఉదయం 11-15 గంటలకు: రూ. కోటి ఇరవై లక్షల వ్యయంతో నిర్మించిన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ను ప్రారంభిస్తారు.
- ఉదయం 11-20 గంటలకు: రూ. 3 కోట్ల 50 లక్షలతో ఎల్లమ్మ చెరువు వద్ద టూరిజం శాఖ ఆధ్వర్యంలో సుందరీకరణ పనులకు భూమిపూజ చేస్తారు.
- ఉదయం 11-30 గంటలకు: బస్ డిపో వద్ద జరిగే బహిరంగకు హాజరవుతారు
- మధ్యాహ్నం 01-30 గంటలకు: సెయింట్ జోసెఫ్ పాఠశాలలో భోజనం అనంతరం 2-30 గంటలకు హనుమకొండకు హెలికాప్టర్ ద్వారా వెళ్తారు.

మంత్రి కేటీఆర్ పర్యటనకు భారీ బందోబస్తు



రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి (కేటీఆర్) కల్వకుంట్ల తారక రామారావు శుక్రవారం హుస్నాబాద్ పట్టణ పర్యటన సందర్భంగా హుస్నాబాద్ తిరుమల గార్డెన్ లో పోలీస్ అధికారులకు సిబ్బందికి పోలీస్ కమిషనర్ ఎస్.శ్వేత రెడ్డి బందోబస్తుపై అధికారులకు తగిన సూచనలు సలహాలు చేశారు. బందోబస్తును 06 సెక్టర్ లుగా విభజించారు. అడిషనల్ డీసీపీలు 03, ఏసీపీలు,06 సిఐలు, ఆర్ఐలు 18, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు 38 ఎఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు , మహిళా కానిస్టేబుళ్లు మహిళా హెూంగార్డులు, హెూంగార్డు, రోప్ పార్టీలు, స్పెషల్ పార్టీలు, బీడీ టీమ్స్, యాక్సెస్ కంట్రోల్ ఏరియా డామినేటింగ్ పార్టీలు, డోర్ ఫ్రేమ్ పార్టీలు, అధికారులు సిబ్బంది మొత్తం 490 అధికారులు సిబ్బందితో మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ శ్వేత రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ ఎస్ మహేందర్, ఏ ఆర్ అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, హుస్నాబాద్ ఎసిపి సతీష్, సిద్దిపేట ఏసీపీ దేవారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి ఫణిందర్, ఎస్బి ఏసిపి రవీందర్ రాజు, సిసిఆర్బి ఏసిపి చంద్రశేఖర్, ఎస్బి ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి, హుస్నాబాద్ సీఐ కిరణ్ పాల్గొన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవొద్దు













నవతెలంగాణ-తొగుట

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని పెద్ద సర్పంచ్ మెట్టు వరలక్ష్మి స్వామి ముదిరాజ్ అన్నా రు. గురువారం సొసైటీ ఆధ్వర్యంలో పెద్ద మసాన్ పల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ రైతులు ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించాలని తెలిపారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని మద్ద తు ధరతో పాటు ప్రభుత్వంమే కొనుగోలు చేస్తుం దని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మష్టి సుమ లత,మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి, ఉప సర్పంచ్ అలువాల రాజిరెడ్డి,సొసైటీ డైరెక్టర్ నారాయణ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్య క్షులు శ్రీనివాస్, నాయకులు పన్యాల ఎల్లారెడ్డి,కొళ కనక గౌడ్,రాజయ్య పాల్గొన్నారు.

నవ తెలంగాణ మిరు దొడ్డి : దళారులను ఆశ్రయించకుండా రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని విక్రయించాలని ఎంపీపీ సాయిలు అన్నారు. గురువారం అక్బర్ పేట- భూంపల్లి మండలం అక్బర్ పేట, ఖాజీపూర్ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని వారి గ్రామాల్లోనే విక్రయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో రైతు ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, ఏఎంసి సత్యనారాయణ, సర్పంచులు స్వరూప, మమత , ఏపీఎం కృష్ణారెడ్డి సీసీ లు అక్బర్ సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ కొండపాక : రైతులు దళారులను మోసపోవద్దని కొండపాక ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య అన్నారు గురువారం రోజున కుకునూరు పల్లి మండలం తిప్పారం. బొబ్బయపల్లి. మేదీనీపూర్ గ్రామాలలో వైస్ ఎంపీపీ దేవి రవీందర్ తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి అని రైతులకు 24 గంట ఉచిత కరెంటు రైతుబంధు రైతు బీమా ఇవ్వడంతో పాటు పండిన ప్రతి గింజ మద్దతు ధరతో ప్రభుత్వమే కొనే విధంగా నిధులను కేటాయించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ఉ డెం కృష్ణారెడ్డి పిఎ సి స్ వై చైర్మన్ పిస్కా అమరేందర్ రైతుబంధు సమితి జిల్లా సభ్యులు దోమల ఎల్లం తాసిల్దార్ ఆశాజ్యోతి మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని ఐకెపి ఎపిఎం శ్రీనివాస్ సర్పంచులు కోల శ్రీనివాస్ దశరథం మైపాల్ పిడిశెట్టి శ్రీనివాస్ కిరణ్ ఎర్రవెల్లి ఎంపిటిసి ప్రణవి శ్రీనివాస్ రెడ్డి కోఆప్షన్ సభ్యులు అధిమద్దిన్ ఆత్మ కమిటీ డైరెక్టర్లులగిశెట్టి కనకయ్య చెప్యాల చిరంజీవి సున్నం భాస్కర్ ఫాక్స్ డైరెక్టర్ నరసింహ చారి బారాస నాయకులు సంతోష్ రెడ్డి కందూరి ఐలయ్య తూమ్ శ్రీకాంత్ విరుపాక రమేష్ రెడ్డి కాసం నవీన్ కుమార్ చిట్యాల సంతోష్ రెడ్డి తూమ్ మహేందర్ రాజయ్య కోరే చరణ్ కిష్టారెడ్డి నాగరాజు కరుణాకర్ ఏఈఓ రజిత డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల : ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పక్షపాతి అని, రైతు శ్రేయస్సు కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ అన్నారు. మండలంలోని నాగపురి, పెద్ద రాజుపేట, పోతిరెడ్డి పల్లి, ముస్త్యాల, వీరన్నపేట,చుంచనకోట,ఆకునూరు, చిట్యాల, తాడూరు, వేచరేణి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో గురువారం వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కరుణాకర్ మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం కురిసిన వడగండ్ల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, అంతేకాకుండా పండించిన ప్రతి వడ్ల గింజ తోపాటు తడిసిపోయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుకు అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.కె.ఆరిఫా,వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్ రెడ్డి, ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షుడు బాల రాజు, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీ లు, ఏపిఎం బాబురావు పాల్గొన్నారు.

నవ తెలంగాణ రాయపోల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యం కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలని ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, జడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, ఏఎంసీ చైర్ పర్సన్ ఇప్ప లక్ష్మి అన్నారు. గురువారం రాయపోల్ మండలంలోని రాయపోల్, తిమ్మక్ పల్లి, కొత్తపల్లి, లింగారెడ్డి పల్లి, మంతూర్, అనాజీపూర్, టెంకంపేట,గొల్లపల్లి, రామారం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు అధైర్యపడవద్దు పండించిన పూర్తిగా ధాన్యాన్ని కొనుగోలు చేసేవరకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సహదేవ్,ఎంపీడీవో మునయ్య ఏపీఎం దుర్గాప్రసాద్,ఎంపీఓ లక్ష్మీనారాయణ,ఆయా గ్రామాల సర్పంచులు మౌనిక రాజిరెడ్డి,రంగమ్మ సరోజన హనుమంతు, శోభారాణి,అమృత భాయి, నిర్మల రాజిరెడ్డి, వెంకటరామిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు పర్వేజ్, ఉపసర్పంచులు వెంకట్ గౌడ్, తోట శ్రీనివాస్, ఎక్కాల మల్లేశం,తూర్పు లక్ష్మణ్, బిఆర్ఎస్ నాయకులు ఇప్ప దయాకర్, రాజి రెడ్డి, ఆంజనేయులు, బాల్ నర్సు, జగపతి రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సీసీలు, సిఏలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ దుబ్బాక రూరల్: దళారులను నమ్మి మోసపోవద్దని రైతులు మోసపోవద్దని పొతారెడ్డి సర్పంచ్ పుట్లగారి శంకరయ్య అన్నారు. గురువారం అక్బరుపేట భూంపల్లి మండల కేంద్రంలోని పొతారెడ్డిపేట గ్రామంలో ఏఎంసీ చైర్మన్ చింతల జ్యోతి కృష్ణపీఏసీఎస్ చైర్మన్ షేర్ల కైలాసం,ఉపసర్పంచ్ కమ్మరి రవిచారి, పాలకవర్గం సభ్యులతో కలిసి ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏ గ్రేడ్ కి రూ. 2060, బీ గ్రేడ్ కి రూ.2040 ప్రభుత్వం మద్దతు ధరగా నిర్ణయించిందన్నారు.కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, దళారులని నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. ధాన్యం అమ్మిన 48గంటల్లోనే డబ్బులు అకౌంట్ లో జామ అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం పాలకవర్గం సభ్యులు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ పేరూరి దయాకర్ రెడ్డి, ఏలూరి కమలాకర్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చిట్టమైన యాదగిరి,ఓకే కాకి కొండల్ ,గొల్లపల్లి శ్రీనివాస్, పాతూరి స్వామి రెడ్డి, జిన్నా శంకర్ తదితరులు ఉన్నారు

కల్తీ విత్తనాల బెడదను అరికట్టాలి

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

రాష్ట్రంలో కల్తీ విత్తనాల బెడదకు, విత్తనాల ధర పెరగడానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ ఆరోపించారు. తెలంగాణ రైతు సంఘం సిద్దిపేట జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు చల్లరపు తిరుపతి రెడ్డి అధ్యక్షతన సిద్దిపేట పట్టణంలోని రైతు సంఘం కార్యాలయంలో గురువారం జరిగింది. అనంతరం శోభన్ మాట్లాడుతూ మరోనెలలో వానాకాలం సాగు ప్రారంభమవుతుందన్నారు. దీనిని గమనించి కార్పొరేట్ సంస్థలు విత్తనాల ధరలను ఇప్పటికే పెంచేశాయన్నారు. పత్తి, మొక్కజొన్న, జొన్న, వేరుసెనగ, కందులు, పెసర్లు, వరి ధాన్యం ధరలు కూడా విపరీతంగా పెంచేశాయన్నారు. వేల కింటాలు కల్తీ విత్తనాల వలన రైతులను నష్టపరుస్తున్నాయన్నారు. పట్టుబడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని కంపెనీ లైసెన్సులను రద్దు చేయలేదని అన్నారు. ఈ కల్తీ విత్తనాల వల్ల నాలుగు నుంచి ఐదు లక్షల ఎకరాలలో పంటలను రైతులు నష్టపోతున్నారని అన్నారు. పెట్టిన పెట్టుబడి రాక దివాళి తీస్తున్నారని అన్నారు. కల్తీ విత్తనాల బెడదను నివారించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. అధికారుల దయతోని వ్యవస్థీకృతంగా ప్రతి వ్యాపారం సాగుతుందని అన్నారు. కార్పొరేట్ సంస్థలు ధరలు విపరీతంగా పెంచి వేల కోట్ల లాభాలు అర్జిస్తున్నారని అన్నారు. నిషేధించబడిన విత్తనాలను అమ్మినప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉందని అన్నారు. కల్తీ వ్యాపారం వల్ల రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని అన్నారు. జిల్లాలలో ప్రత్యేకంగా లాబోరేటరీ ఏర్పాటు చేసి విత్తనాలను సర్టిఫై చేసి నాకనే విడుదల చేసే విధానాన్ని ప్రవేశపెట్టాలని అన్నారు. కార్పొరేట్ సంస్థలే కాక విదేశీ కంపెనీలు వేల కోట్లు లాభాలు అర్జిస్తుండగా ప్రభుత్వం రైతులను రక్షించకుండా వదిలేయడం అత్యంత దారుణమని అన్నారు. అన్ని దేశాలలో ఆయా ప్రభుత్వాలు విత్తన రంగంలో చాలా నిక్కచ్చిగా నియంత్రణ చర్యలు చేపడుతున్నాయని అన్నారు. వేరే దేశపు విత్తనాలు వచ్చినప్పుడు 21 రోజులు క్వరంటెన్ లో పెట్టి పరిశీల జరిపి తర్వాత స్వచ్ఛమైనవిగా గుర్తించబడితే దేశంలోకి విడుదల చేయాలని అన్నారు. కానీ మన దేశంలో అక్రమ వ్యాపారం ఎంత జరిగినా ప్రభుత్వం నియంత్రించడం లేదని అన్నారు. రక్షిత విత్తనాలను రైతులకు సరఫరా చేసినప్పుడే వ్యవసాయం ఉత్పత్తులు పెరిగే ఆస్కారం ఉందన్నారు. నష్టపోయిన రైతులకు ఎలాంటి పరిహారం ప్రభుత్వం అందించడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆముదాల మల్లారెడ్డి, నక్కల యాదవ రెడ్డి, కనకాచారి, సహాయ కార్యదర్శి బద్దిపడగ కృష్ణారెడ్డి, శ్రీనివాస్ బెజ్జంకి, రాజ వర్ధన్ రెడ్డి, బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



నవతెలంగాణ దుబ్బాక, దుబ్బాక రూరల్: ప్రాణాల్ని నిలిపే సిపిఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని దుబ్బాక మండల పరిషత్ అధ్యక్షురాలు కొత్త పుష్పాలత కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో సీపీఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, ఎంఆర్ఓ సలీంమియా, ఎంపిడివో భాస్కర శర్మ,ఎస్ఐ బత్తుల మహేందర్, ఐసిడిఎస్ ,తిమ్మా పూర్,రామక్కపేట పిహెచ్ సి ల మెడికల్ ఆఫీసర్లు డా.హిమబిందు,డా.భార్గవి, హాజరై మాట్లాడుతూ.. సిపిఆర్ చేసే విధానాన్ని వివరించారు. గుండె సంబంధిత సమస్యలను తెలిపారు. ప్రతి ఒక్కరు సీపీఆర్ పై పూర్తి స్థాయి అవగాహన కలిగిఉండాలని అన్నారు.సీపీఆర్ పై అవగాహన ఉంటే చాలా వరకు సడెన్ కార్డియాక్ అరెస్టును తగ్గించొచ్చని ,రక్త ప్రసరణ ఆగిపోకుండా ప్రాథమికంగా ఆ వ్యక్తిని కాపాడుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో సిడిపిఓ ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రకళ, తిమ్మాపూర్,రామక్కపేట పీహెచ్సీ సిబ్బంది హెచ్ఈఓరవీందర్,దయాకర్,భాస్కర్,వేణు ఉన్నారు.

ముగ్గులు వేసి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరసన



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని కోరుతూ సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట కొనసాగుతున్న దీక్ష గురువారం నాటికి ఏడవ రోజుకు చేరుకుంది. దీక్షలో భాగంగా మహిళా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ముగ్గులు వేసి తమ నిరసన తెలిపారు. దీక్షకు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శశిధర్, తుపారి సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశం, కాంగ్రెస్ ఓబీసీ జిల్లా అధ్యక్షులు సూర్య వర్మ, దళిత జన సమితి జిల్లా అధ్యక్షులు బొజ్జ యాదగిరి, ములుగు మండలం సర్పంచ్ మల్లేశం అక్కన్నపేట మండలం సర్పంచ్ సంతోష్ నాయక్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కమిటీ కోకన్వీనర్ నాయిని నరసింహారెడ్డి హాజరై సంఘీభావం ప్రకటించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె పూర్తిగా న్యాయమైందని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించి వారి డిమాండ్లను నెరవేర్చాలని ఈ సందర్భంగా సంఘీభావం ప్రకటించిన నాయకులు అన్నారు. ముఖ్యమంత్రి తమ గోస గోడు చూసి సమస్యను పరిష్కరించేలా చూడాలని మహిళా పంచాయతీ కార్యదర్శులు మండుటెండలో ముగ్గులు వేస్తూ తమ నిరసనను తెలిపారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
సంగారెడ్డి
శుక్రవారం 05 మే 2023

వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలో గురువారం జరిగిన పలు వివాహాది శుభకార్యాల్లో ఎమ్మెల్యే మాణిక్యరావు, రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యులు మహమ్మద్ తన్వీర్‌తో కలిసి పాల్గొన్నారు. జహీరాబాద్‌లో జరిగిన హెూతి కేకు చెందిన బీఆర్ఎస్ నాయకులు సంగన్న కుమార్తె వివాహం, ముంగి ఎక్స్‌రోడ్‌లో గల ఎస్ఎల్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన వివాహ శుభకార్యానికి హాజరై నూతన వధూవరులకు ఆశీర్వదించారు. వారితోపాటు బీఆర్ఎస్ జహీరాబాద్ పట్టణ మాజీ అధ్యక్షులు యాకూబ్, మాజీ కౌన్సిలర్లు అబ్దుల్లా, మొతిరం, జాంగిర్, బండి మోహన్, తట్టు నారాయణ, నాయకులు అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయ ప్రారంభోత్సవంలో ఆత్మకూర్ నాగేష్



నవతెలంగాణ-సదాశివపేట, సంగారెడ్డి

దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన బీఆర్ఎస్ కేంద్ర పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో బీఆర్ఎస్ సంగారెడ్డి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఆత్మకూర్ నాగేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా బీఆర్ఎస్ పెద్ద శక్తిగా అవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలు దేశ వ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. నేడు దేశం మొత్తం కేసీఆర్ నాయకత్వం వైపు ఎదురుచూస్తున్నదన్నారు. అబ్ కి బార్ కిసాన్ సర్కార్ పేరుతో ప్రజలలోకి వెళ్తున్న బీఆర్ఎస్‌కు అన్ని రాష్ట్రాలలో ప్రజలు స్వాగతం పలుకుతున్నారన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ఎంగేజ్మెంట్ వేడుకలో పాల్గొన్న తన్వీర్

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మునిసిపల్ మాజీ కౌన్సిలర్ బెజగం సతీష్ కుమారుడి ఎంగేజ్మెంట్ హైదరాబాద్‌లోని రాజరాజేశ్వరి గార్డెన్‌లో జరిగింది. ఈ శుభకార్యానికి హాజరై వధూవరులకు, వారి కుటుంబ సభ్యులకు రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యులు మొహమ్మద్ తన్వీర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో పర్వేజ్, మజర్ మొహమ్మద్, బెజం సతీష్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



జీజిబాయి కుటుంబానికి శ్రీనివాస్ గౌడ్ చేయూత

నవతెలంగాణ-కంగ్టి

మండలంలోని ముకుంద్ నాయక్ తాండాకు చెందిన జీజిబాయికి ఏడుగురు ఆడపిల్లలు ఉన్నారు. దీంతో వారి కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నది. యల్బిహెచ్యస్ నాయకులు ప్రకాశ్ రాథోడ్ ద్వారా ఈ విషయం తెల్సుకున్న రామాగౌడ్ పీపుల్ వెల్ఫర్ ట్రస్ట్ చైర్మెన్ విగ్రాహం శ్రీనివాస్ గౌడ్ గురువారం ఆర్థిక సాయం చేయడంతోపాటు.. నెలకు సరిపడా సరుకులు అందజేశారు. అనంతరం అదేతాండాలో పెండ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం ఆనందంగా ఉందన్నారు. దీనస్థితిలో ఉన్న వారికి తనవంతు సాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అంజాగౌడ్, శంకర్ గౌడ్, పొట్టి ప్రవిణ్‌కుమార్, మున్వర్ ఖురేశి, దిగంబర్, కృష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టు ప్రదీప్‌పై పెట్టిన కేసును తొలగించాలి

నవతెలంగాణ-జోగిపేట

జర్నలిస్ట్ ప్రదీప్‌గౌడ్‌పై పోలీసులు పెట్టిన అక్రమ కేసును తొలగించాలని రాష్ట్ర జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఆకుల రాంబాబు, అందోలు అధ్యక్షులు గాజుల పవన్‌లు డిమాండ్ చేశారు. గురువారం జోగిపేట ఎస్సై సామ్యా నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల జోగిపేటలో జరిగిన ఓ వివాదంలో కేసు నమోదు చేశారన్నారు. తక్షణమే ఆయన పైన పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని కోరారు. వారితో పాటు జర్నలిస్టు యూనియన్ నాయకులు రాజేష్, సంతోష్, కాశీ నాథ్, శ్రీనివాస్, సత్యం, రమేష్, కుమార్, అశోక్, రాజు, సందీప్ తదితరులు ఉన్నారు.



పోగొట్టుకున్న ఫోన్‌ను.. సీఈఐఆర్ ద్వారా గుర్తింపు

నవతెలంగాణ-మునిపల్లి

ఓ యువకుడు పోగొట్టుకున్న ఫోన్‌ను సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి మునిపల్లి పోలీసులు గుర్తించి.. బాధితుడికి మొబైల్‌ను తిరిగి అందజేశారు. వివరాల్లోకి వెళితే మునిపల్లి మండలం పెద్దలోడి గ్రామానికి చెందిన కల్లాల్ నరేందర్ గౌడ్ 2022 ఆగస్టులో తన ఫోన్‌ను గ్రామంలో పోగొట్టుకున్నాడు. అయితే ఇటీవలే సీఈఐఆర్‌లో రిజిస్టర్ చేసుకుని.. పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా మునిపల్లి పోలీసులు సదరు ఫోన్‌ను గుర్తించి.. బాధితుడికి తిరిగి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చల్లా రాజశేఖర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఘనంగా శివరాజ్ పాటిల్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -సదాశివపేట

బీజేపీ రాష్ట్ర నాయకులు కల్లపల్లి శివరాజ్ పాటిల్ పుట్టినరోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన నివాస గృహంలో కేక్ కట్ చేయించి సంబురాలు జరిపారు. కాగా పట్టణ, మండల, గ్రామాల బీజేపీ శ్రేణులు వందమంది రక్తనిధికి రక్త దానం అందజేశారు. అదేవిధంగా సుమారు 500 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ.. తన పుట్టినరోజు సందర్భంగా విచ్చేసిన నియోజకవర్గం బిజెపి శ్రేణుల కు, బంధువులకు, మిత్రులకు పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర జిల్లా సీనియర్ నాయకులు కొవ్వూరిసంగమేశ్వర్, కొండాపురం జగన్, శేఖర్, సారా కృష్ణ, సిహెచ్ సత్యనారాయణ, శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్ రాజ్, కృష్ణ గౌడ్, సతీష్, అంజి, బ్రహ్మానంద రెడ్డి, కావాలి అనిత, వాణి, స్వర్ణలత, ఈశ్వర్ రెడ్డి, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, బంధువులు ,స్నేహితులు. పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- పటాన్చెరువు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- 58, 59 జీవో కింద పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపాల్టీ తాత్కాలిక కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీ.వో నెంబర్ 58, 59 లబ్ధిదారులకు ఇళ్ల క్రమబద్ధీకరణ పట్టాలను, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డితో కలిసి పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాటాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజలకు అండగా నిలుస్తూ సొంతింటి కలలను సహకారం చేస్తున్నారన్నారు. ఈ మేరకు నిరుపేదల ప్రజల కోసం జీవో నెంబర్ 58, 59 కింద ఇళ్ల క్రమబద్ధీకరించి పట్టాలు పంపిణీ చేస్తున్నారన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ్‌సింగ్, బీఆర్ఎస్ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు వి.హనమంత్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ రాజేంద్ర కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు గోపాలమ్మ, చంద్రయ్య, స్థానిక నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వి.యాది రెడ్డి, శ్రీధర్ రెడ్డి , రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, రమణయ్య, రాజు(మాజీ ఎంపీటీసీ), రవీందర్ రెడ్డి, దినసాథ్, వెంకటయ్య , శైలేష్, జైరాం , అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

ఇంటింటికి ఇండియా పోస్ట్ పథకాలు

- పోస్ట్ మాస్టర్ జనరల్ టి. ఏం. శ్రీలత

నవతెలంగాణ-సంగారెడ్డి

'ఆప్ కా దోస్త్ ఇండియా పోస్ట్' అనే నినాదంతో ముందుకు సాగుతూ.. తపాలా శాఖలోని వివిధ పథకాలు ఇంటింటికి చేరేలా ప్రణాళిక రూపొందించి కృషి చేస్తున్నామని, వీటిని ప్రజలందరూ సద్వినియోగ పరచుకోవాలని హైదరాబాద్ హెడ్ క్వార్టర్స్ రీజియన్ పోస్టుమాస్టర్ జనరల్ టి ఎం శ్రీలత అన్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి జిల్లా పరిషత్ కమ్యూనిటీ హాల్లో గురువారం నిర్వహించిన గ్రామీణ తపాలా జీవిత బీమా పాలసీలపై నిర్వహించిన ఒకరోజు శిక్షణా తరగతులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. తక్కువ ప్రీమియం ఎక్కువ బోనస్ అందిస్తున్న గ్రామీణ తపాల జీవిత భీమా పాలసీలు అర్హులైన ప్రతి ఒక్కరూ తీసుకునేలా బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, తపాల ఉద్యోగులు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. బీద బడుగు సంపన్న వర్గాలు అందరు బీమా పాలసీ తీసుకునేలా ప్రజలను చైతన్య పరిచి వారిని ప్రోత్సహించి.. వారి కుటుంబానికి భరోసా కల్పించి ధీమాగా వుండేలా చూడాల్సిన భాధ్యత పోస్టల్ ఉద్యోగుల పైననే వుందన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా మహిళల కోసం ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా సమ్మాన్ సేవింగ్ అకౌంట్‌లను కూడా ఎక్కువగా తెరిపించి మహిళల ఆర్థిక ప్రగతికి తోడ్పాటునందించాలన్నారు. ఆడ పిల్లల కోసం సుకన్య సంవృద్ధి అకౌంట్, మగ పిల్లల కోసం పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ మంచి పథకాలన్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ నరేంద్ర బాబు మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలో మహిళా సమ్మాన్ సేవింగ్ అకౌంట్‌లను ప్రతీ ఒక్క మహిళా తీసుకునేలా సంపూర్ణ సహకారం అందించడానికి జిల్లా పరిషత్ సిఈవో ఎల్లయ్య ముందుకు రావడం మంచి పరిణావ ఎమన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా తపాల ఉద్యోగులందరూ పోస్టల్ స్కీం లను అందరికీ చేరేలా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అన్ని కేటగిరిలో విశేష ప్రతిభ కనబరిచిన పలువురు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లకు పిఎంజీ శ్రీలత, ఏడి నరేంద్రబాబులు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పిఎస్‌వివిఎల్ఎస్ రావు, పోస్టల్ ఇన్స్పెక్టర్ లు రాహుల్, బాలకృష్ణ, ఐపిపిబి మేనేజర్ రాంజీ, ట్రైనర్ చక్రపాణి, సందీప్, అనంత రామ్, మెయిల్ ఓవర్ సీర్స్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్స్, తపాల ఉద్యోగులు, సిబ్బంది తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డికి ఘన నివాళ్లు





నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

జిన్నారం మాజీ ఎంపీపీ, దివంగత నేత వి.ప్రతాప్ రెడ్డి వర్ధంతి వేడుకలను ఆయన కుమారుడు కౌన్సిలర్ వి.వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, బొల్లారం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కొలన్ రోజా బాల్‌రెడ్డి పాల్గొని ప్రతాప్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. వర్ధంతిని పురస్కరించుకుని మహిళలకు చీరలు, ప్రజలకు పండ్లను కుటుంబ సభ్యులు చేతుల మీదుగా పంపిణీ చేశారు.అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కుటుంబ సభ్యులు ప్రమోద్ రెడ్డి, చంద్ర కాంత్ రెడ్డితో పాటు శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, ప్రశాంత్, రాజశేఖర్ రెడ్డి పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

నివాళ్లర్పించిన కౌన్సిలర్ చంద్రారెడ్డి..

వి.ప్రతాప్ రెడ్డి విగ్రహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రయ్య, స్థానిక నాయకులు శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, వి.విష్ణువర్ధన్‌రెడ్డి, రాజు (మాజీ ఎంపీటీసీ), రమణయ్య, చంద్రారెడ్డి , వెంకటయ్య , బాబురావు, దినసాథ్, శ్రీమన్నారాయణ, చిన్నా, నరేష్ , సుధాకర్, సురేష్, నాగరాజు, నర్సింహా, రవితేజ, ధన్ రాజ్, దిలీప్, శైలేష్, జైరాం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి



నవతెలంగాణ-సదాశివపేట

ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.తాజుద్దీన్, ఎం.రెహమాన్‌లు ప్రజలకు పిలుపునిచ్చారు. సీపీఐ జాతీయ కమిటీ పిలుపు మేరకు సదాశివపేట మండలంలోని నందికంది గొల్లగూడెం, రేండ్లపల్లి, వెంకటాపూర్, తిమ్మన్నగూడెం, ఆత్మకూర్, చందాపూర్, పొట్టిపల్లి గ్రామాల్లో గురువారం ఇంటింటికి సీపీఐ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మోడీ అధికారంలోకి రాకముందు పేద ప్రజలకు బాసటగా నిలుస్తానని అనేక హామీలు ఇచ్చి.. అధికారం చేపట్టాక ప్రజలను విస్మరించడం బాధాకరమన్నారు. విదేశీ బ్యాంకుల్లో మగ్గుతున్న నల్లధనాన్ని వెనక్కి రప్పించి, ప్రతీ ఒక్కరి అకౌంట్లో రూ.15 లక్షలు వేస్తానని చెప్పి పూర్తిగా విఫలమయ్యారన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యవసర వస్తువుల ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. ఒకే దేశం-ఒకే పన్ను అన్న కేంద్ర ప్రభుత్వం.. పెట్రోల్, డీజిల్, గ్యాస్‌లను జీఎస్టీ పరిధిలోకి ఎందుకు తీసుకురావడం లేదన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి.. నేటికీ కనీసం రెండు ఉద్యో గాలు ఇవ్వలేదని ఆరోపించారు. దేశంలో నిరుద్యోగం విలయ తాండవం చేస్తుంటే.. దేశ ప్రధాని మాత్రం కుర్చీల కోసం పాకులాడుతున్నారని దుయ్యబట్టారు. కర్ణాటక ఎన్నిక ల్లో గెలవడానికి ఏడాదికి ఉచిత మూడు సిలిండర్లు ఇస్తానని హామీనివ్వడం హాస్యా స్పదం అన్నారు. ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని వెంటనే గద్దెదించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముంగి రమేష్, సాధకలి, వినోద, దివ్య, లక్ష్మి, పూలమ్మ, అనుసుజ, రజియా బేగం, తస్లీమ్, పోచయ్య, దేవదాసు, ధనరాజ్, దుర్గయ్య, మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రకుంటను కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి





నవతెలంగాణ-ఐడిఎబొల్లారం

ఎర్రకుంటను కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బీఆర్ఎస్ బొల్లారం అధ్యక్షుడు, కౌన్సిలర్ వి.హనుమంత రెడ్డి డిమాండ్ చేశారు. సర్వేనెంబర్ 82లోని ఎర్రకుంటను కబ్జా చేసిన ప్రాంతాన్ని కౌన్సిలర్లు, నాయకులతో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎర్రకుంటను కబ్జా చేసి విల్లాలను నిర్మిస్తున్నారన్నారు. కాబట్టి కుంటను కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని.. రెవెన్యూ, ఇరిగేషన్, అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి ఎర్ర కుంటను రక్షించాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహి స్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చంద్రయ్య, వారాల గోపాలమ్మ, బీఆర్ఎస్వీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వి.వరప్రసాద్ రెడ్డి, వెంకటయ్య, రమణయ్య, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎర్రకుంటను కబ్జా నుంచి కాపాడాలి..

ఎర్రకుంటను కబ్జాల నుంచి కాపాడాలని బొల్లారం బీజేపీ అధ్యక్షుడు కొత్వాల్ ఆనంద్ కృష్ణారెడ్డి అన్నారు. సర్వే నెంబర్ 82లో గల ఎర్రకుంటను గురువారం ఆయన సందర్శించి మాట్లాడారు. తాను చిన్నప్పుడు నుంచి ఎర్రకుంటను చూస్తున్నానని.. అందులో గేదెలను మేపేవారమని అన్నారు. అలాంటి ఎర్రకుంటను నామరూపాలు లేకుండా చేసి, విలువైన విల్లాలు నిర్మిస్తున్నారన్నారు. కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సాయి కిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, నాయకులు రవీందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, ఉదయ్ కిరణ్, మేఘనా రెడ్డి, శివ, అఖిల్,బాల్ సింగ్, శ్రీనివాస్ రెడ్డి, రోహిత్ పాల్గొన్నారు.

సరిహద్దు చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

- కర్ణాటక కలెక్టర్, ఎస్పీలతో సమావేశం



నవతెలంగాణ-జహీరాబాద్

సంగారెడ్డి జిల్లా ఎస్పీ రమణ కుమార్ గురువారం కర్ణాటక రాష్ట్ర బీదర్ జిల్లాకు చెందిన ఎస్పీ చిన్న బసవన్న, కలెక్టర్ గోవింద్ రెడ్డిలతో సమావేశమైనట్టు పోలీస్ అధికారులు తెలిపారు. గురువారం సరిహద్దుపై ఉన్న పోలీస్ చెక్‌పోస్టులను తనిఖీ చేసి.. అక్రమ రవాణా, దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కర్ణాటక రాష్ట్రంలో ఎన్నికలు ఉన్నందున ఇరు రాష్ట్రాలకు చెందిన సరిహద్దు పై ఉన్న పోలీస్ అధికారులు ఒకరికి ఒకరు సహకరించుకోవాలని నిర్ణయించారు. తెలంగాణకు చెందిన వారు సరిహద్దు పై నుండి ఓట్లు వేసేందుకు కర్ణాటక రాష్ట్రానికి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కర్ణాటక కలెక్టర్, ఎస్పీలు విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై పరస్పర సహకారం అందిపుచ్చుకునేందుకు తాము అన్ని విధానా సిద్ధంగా ఉన్నామని.. ఇప్పటికే సరిహద్దు పై చెక్‌పోస్టును ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ రమణ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో కర్ణాటక పోలీస్ అధికారులతో పాటు జహీరాబాద్ డిఎస్పి వి.రఘు సిబ్బంది పాల్గొన్నారు.

తృణధాన్యాల వినియోగంతో ఆరోగ్యకరమైన జీవనం



- గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ వెబినార్ లో డాక్టర్ సతరూప ఘోష్

నవతెలంగాణ-పటాన్‌చెరు

తృణధాన్యాలు పోషకాలతో నిండి ఉంటాయని, ఏ వయస్సు వారికైనా సులువుగా అరుగుతాయని, వాటి వినియోగంతో ఆరోగ్యకరమైన జీవనాన్ని గడపొచ్చని పశ్చిమ బెంగాల్లోని మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ విశ్వవిద్యాలయంలోని ఫుడ్ సైన్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సతరూప ఘోష్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎఫ్ఎస్ఎ) ఆధ్వర్యంలో 'తృణధాన్యాలు: భవిష్యత్తు ఆహారం' అనే అంశంపై గురువారం నిర్వహించిన వెబినార్ లో ఆమె ప్రధాన వక్తగా పాల్గొన్నారు. 2023-అంతర్జాతీయ తృణధాన్యాల సంవత్సరంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. తృణధాన్యాలు అత్యధిక పోషక విలువలు కలిగి ఉన్నాయని, అధిక శక్తిని ఇస్తాయన్నారు. వాటిలో 65-75 శాతం కార్బోహైడ్రేట్లు, 15-20 శాతం జీర్ణక్రియను పెంచే పీచు పదార్థం, 2-5 శాతం కొవ్వు, 8-10 శాతం పోషక పదార్థం (ప్రోటీన్) ఉన్నాయని చెప్పారు. వాటిలో విటమిన్లు, ఖనిజ లవణాలు కూడా లభిస్తాయని తెలిపారు. వీటిలోని ప్రో-బయోటిక్స్ మన అంతర్గత వ్యవస్థను పరిపుష్టం చేయడంతో పాటు హృదయ సంబంధ వ్యాధులను నివారి స్తాయని డాక్టర్ ఘోష్ వివరించారు.తృణధాన్యాలు శరీర కణజాలాన్ని పునరుత్తేజితం చేస్తాయని, మధుమేహ వ్యాధిని తగ్గిస్తాయని, పిత్తాశయ రాళ్లను నివారించడంతో సహాయ పడతాయని, రొమ్ము క్యాన్సర్‌ను నిరోధిస్తాయని, బరువు తగ్గడానికి దోహద పడతాయని డాక్టర్ సతరూప పేర్కొ న్నారు. భారత ఉపఖండంలో దాదాను ఐదువేల ఏండ్ల నుంచి తృణ ధాన్యాల వినియోగం ఉందన్నారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఉమా మహేశ్వరి, డాక్టర్ మౌమితాదేవ్, డాక్టర్ పరుల్ థాపర్ పాల్గొన్నారు.

సమ్మెలు.. పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం



నవతెలంగాణ-జహీరాబాద్

నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో సాధించుకున్న రాష్ట్రంలో సమ్మెలు జరగడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే.రాజయ్య అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని వీవోఏల, పంచాయతీ కార్యదర్శుల సమ్మె శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించి వారికి మద్దతు ప్రకటించారు. అనంతరం మాట్లాడుతూ.. పాలకుల నిర్లక్ష్యం కారణంగానే.. నేడు కార్మికులు రోడ్లపైకి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది.. ఇది మంచి పరిణామం కాదన్నారు. వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలన్నింటిని గ్రామస్థాయిలో అమలుపరిచేందుకు అన్ని విధాల చర్యలు చేపడుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు తక్షణమే నియామక పత్రాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, నాయకులు బక్కన్న, తుల్జారం, అశోక్, సలీం. రాజు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఐదు రోజుల పని కోసం పోరాడాలి



- మేడే స్ఫూర్తితో ఐక్య ఉద్యమాలు
- సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్
- ఘనంగా వారోత్సవాల వేడుకలు..

నవతెలంగాణ-పటాన్‌చెరు

శ్రమజీవులకు ఏడు గంటల పని దినాలు వద్దని.. ఐదు రోజుల పని దినాల కోసం పోరాడాల్సిన అవసరం ఉందని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య శ్రామిక వర్గానికి పిలుపునిచ్చారు. మేడే వారోత్సవాల్లో భాగంగా బుధ వారం రాత్రి పట్టణంలోని బస్టాండ్ దగ్గర మేడే వారోత్సవాలను సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా చికాగో పోరాట అమరవీరులకు పూలదండలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కే రాజయ్య మాట్లాడుతూ.. దేశంలో కార్మికులకు ఏడు గంటల పని దినాలు కాదని ఐదు రోజుల పని దినాల కోసం రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ విధానాల పైన దేశవ్యాప్త ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని ఆయన కోరారు. మోడీ విధానాల వల్ల దేశంలో కార్మికుల హక్కులు, చట్టాలన్ని నిర్వీర్యం అవుతు న్నాయని ఆరోపించారు. మోడీ పెట్టుబడిదారుల కోసమే పని చేస్తున్నారని యూనియన్ లేని పరిశ్రమలే ఉండాలని మోడీ కోరుకుంటున్నారని దానికోసం నిరంతరం శ్రమిస్తున్నారని విమర్శించారు. విభజించిన లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ అధికారంలో ఉన్న చోట అమలు అవుతున్నాయని గుర్తు చేశారు. లేబర్ కోడులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మేడే స్ఫూర్తితో ఉద్యమాలు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమాలలో జర్నలిస్టు బసిత్, సీఐటీయూ నాయకులు నాగేశ్వరరావు, విష్ణు, జయ రాం తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : పాలకవర్గాలు అవలంభిస్తున్న విధానాలతో కార్మిక వర్గం హక్కులు, వారి సౌకర్యాలకు ముప్పు వాటిల్లుతున్నదని.. ఎనిమిది గంటల పని విధానం రక్షణ కోసం రాబోయే కాలంలో కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. మే డే వారోత్సవాల భాగంగా సిద్దాపూర్ కాలనీలో ఉన్న ఈద్గా మైదానంలో గురువారం క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంబి ంచారు. ఈ టోర్నమెంటులో ఎంఆర్ఎఫ్, పెన్నార్ పరిశ్రమ కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. కార్మికుల్లో ఉన్న టాలెంట్‌ను వెలికి తీయడానికి ఈ టోర్నమెంట్ ఎంతో ఉపయోగపడుతుం దన్నారు. కార్మికులు శ్రమ చేస్తూ ఉత్పత్తిని తయారు చేయడమే కాకుండా క్రీడల్లో కూడా రాణించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పరిశ్రమల కార్మికులు రాజు, సంతోష్ కుమార్, మల్లేశం, నాగరాజు సందీప్, వేణుగోపాల్, కిషోర్ శ్రీనివాస్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



అధికారుల ఆదేశాలు బేఖాతరు

- వర్రకుంటలో అక్రమ నిర్మాణాలు



నవతెలంగాణ-ఐడిఎబొల్లారం

అధికారుల ఆదేశాలను పట్టించుకోకుండా.. వర్రకుంటలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న బిల్డర్లపై అధికారులు చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ బొల్లారం మున్సిపల్ అధ్యక్షులు వి.హనుమంత్ రెడ్డి, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డిలు డిమాండ్ చేశారు. వర్రకుంటను పూర్తిగా లేకుండా చేసేందుకు బిల్డర్లు అక్రమంగా విల్లాలు నిర్మిస్తూ డబ్బులు దండుకుంటున్నారనీ దీనిపై జిల్లా అధికారులు స్పందించాలని కోరారు. కుంటను మాయం చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తెర తీశారన్నారు. దీనిపై స్పందించిన జిల్లా అధికారులు.. కుంటను పరిశీలించి వెంటనే పనులను ఆపివేయాలని సూచించారు. కాగా అధికారులు అటు చెప్పి వెళ్ళగానే బిల్డర్లు యథేచ్ఛగా మళ్లీ నిర్మాణాలు చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అధికారులు ఓరల్‌గా కాకుండా, లిఖితపూర్వకంగా ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. కుంట కబ్జాపై రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు సమగ్ర విచారణ జరిపి కుంట పరిరక్షణ చర్యలు తీసుకొని, కబ్జాదారుల పైన చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాలమ్మ , చంద్రయ్య, స్థానిక నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రాజు (మాజీ ఎంపీటీసీ), రమణయ్య,రవీందర్‌రెడ్డి, దినసాథ్, వెంకటయ్య, నర్సింహా, రవితేజ, సురేష్, జైరాం కార్యకర్తలు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలకు మెదక్ నుంచి ఎంపిక



నవ తెలంగాణ-మెదక్ టౌన్

తెలంగాణ ప్రభుత్వ ఉన్నత కళాశాల విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జిజ్ఞాస స్టడీ ప్రాజెక్టు రాష్ట్రస్థాయి పోటీలకు మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి 5 ప్రాజెక్టులు ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ గణపతి తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని సిటీ కాలేజ్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నాంపల్లి, ఖైరతాబాద్ మూడు కళాశాలల లో నిర్వహించిన రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీ ప్రదర్శనలో ఇంగ్లీషు, చరిత్ర, కామర్స్, ఫిజిక్స్, గణితం సబ్జెక్టులలో విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. విజేతలుగా ఎన్నికైన టీం లను వచ్చే వారం ప్రకటిస్తారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు.

చెట్లు, పిట్టలను కాపాడుకుందాం



నవ తెలంగాణ-నార్సింగి

చెట్లను పిట్టలను కాపాడుకుందాం అనే నినాదంతో మూడు రోజుల క్రితం బెంగళూరు నుంచి సంతోష్, మణి, దీపక్ అనే ముగ్గురు యువకులు పాదయాత్ర చేపట్టారు. వీరు బెంగుళూరు నుంచి లడాఖ్ అటు నుంచి ధనుష్కోడి వరకు నడక లేదా లిఫ్ట్ అడిగి ఈ యాత్రను కొనసాగిస్తారు. "చెట్లను రక్షించండి" "పిట్టలను రక్షించండి" అనే నినాదంతో సాగుతున్న వీరి యాత్ర శుక్రవారం నార్సింగి మండల కేంద్రానికి చేరుకుంది. కరోనాకాలంలో స్వచ్ఛమైన గాలి కోసం ప్రజలు పడిన పాట్లను చూసి ఈ సమస్యకు పరిష్కారంగా చెట్ల సంరక్షణ, సెల్ఫోన్ టవర్ల వలన పిట్టలు కనుమరుగు అవుతుండటంతో పర్యావరణ సమతుల్యత కొరకు పిట్టల సంరక్షణ పట్ల ప్రజలను చైతన్య పరచాలని ఈ యాత్ర చేస్తున్నామని దీపక్ తెలిపారు.

దళారులను నమ్మి రైతులు మోసపోవొద్దు

- ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ

నవతెలంగాణ-నర్సాపూర్



రైతులు పండించిన పంటలను వారి గ్రామాలలోనే అమ్ముకునే విధంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని, పంట కొనుగోలు కేంద్రాలతోనే రైతులు మరింత లాభాలు పొందుతారని ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు, శివ్వంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. గురువారం దంతాన్ పల్లి, కొంతాన్ పల్లి, పోతులబోగూడ, పాంబండ, ఉసిరికపల్లి గ్రామాలలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మాట్లాడుతూ అకాల వర్షాలకు తడిసిన దాన్యాన్ని కూడ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించేందుకు ఎమ్మెల్యే మదన్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. అందుకు అవసరమైన ప్రతిపాధనలను అధికారులు సిద్ధం చేస్తున్నారన్నారు. పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ దళారులను నమ్మి రైతులు మోసపోవొద్దని, తడిసిన ధాన్యం కూడ కొనుగోలు చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేయడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కన్నారం దుర్గేష్, గయినిబైటి శ్రీనివాస్ గౌడ్, ఎడ్ల హరికిషన్ రావు, తలారి శివులు, పోతారాజు బాబురావు, ఎంపీటీసీలు మర్రి సత్తిరెడ్డి, ఇందిరా శ్రీనివాస్, సీనియర్ నాయకులు కృష్ణారావు, మొలుగు నాగేశ్వరరావు, కార్మిక విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం, బీసీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, సోమన్నగారి శేఖర్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి తాటికొండ రాజశేఖర్ గౌడ్, డీలర్ జగన్ రెడ్డి, రాజశేఖర్ గౌడ్, పిఏసిఎస్ సీఈఓ మధు యాదవ్, బాలరాజు, నరేందర్ పాల్గొన్నారు.

ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల ప్రారంభం

శివ్వంపేట మండలంలోని అల్లీపూర్, చెన్నాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి చేతుల మీదుగా సర్పంచ్ పిట్ల సుగుణ శ్రీనివాస్, బోల్ల భారతి బిక్షపతితో కలిసి గురువారం ప్రారంభించారు. ఎదుల్లాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ కల్లూరి కీర్తన హనుమంతరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి లావణ్య, ఐకేపీ సీసీ భాగ్యలక్ష్మి, మమత పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదల పాలిట వరం



రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డి

నవతెలంగాణ-కొల్చారం

సీఎం సహాయనిధి పేదల పాలిట వరం లాంటిదని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డి అన్నారు. గురువారం కొల్చారం మండలం వరిగుంతం గ్రామానికి చెందిన లూనావత్ సునీత గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో ఆమెకు వైద్య చికిత్సల నిమిత్తం కోసం స్థానిక జడ్పీటీసీ ముత్యంగారి మేఘమాల సంతోష్ కుమార్ సునీత రెడ్డి దృష్టికి తీసుకుపోయారు. ఇందుకు స్పందించిన మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి వెంటనే వైద్య చికిత్సల నిమిత్తం కోసం సీఎం సహాయ నిధి ద్వారా రూ.48 వేలు మంజూరు చేసి చెక్కును అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం సర్పంచ్ కరెంటు ఉమాదేవి రాజా గౌడ్, పాంద్ర వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది



ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్

బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని రైతులు అధైర్య పడవద్దని ఆత్మకమిటీ చైర్మన్ గొర్రె వెంకట్రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఆత్మకమిటీ చైర్మన్ గొర్రె వెంకట్రెడ్డి కల్లాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షానికి వరిధాన్యం తడిస్తే రైతులు అధైర్య పడవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పక్షపాతి అని, రైతులకు ఎల్లప్పుడు న్యాయం చేస్తాడని గుర్తుచేశారు. కొన్ని పార్టీల నాయకులు ధాన్యం కొనుగోలు విషయంలో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ప్రకృతి సహకరించక కొనుగోలు ప్రక్రియ ఆలస్యమైందన్నారు స్థానిక ఎమ్మెల్యే మదన్ రెడ్డి, అధికారులు ఇప్పటికే ప్రతి గ్రామం తిరిగి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని తెలిపారు. అలాగే పంట నష్టం నివేదిక ప్రభుత్వానికి అందజేయాలని వ్యవసాయాధికారులను ఎమ్మెల్యే ఆదేశించడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, వైస్ ఎంపీపీ వెంకటనర్సింగరావు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ సత్యాగౌడ్, మాజీ ఆత్మకమిటీ చైర్మన్ శివకుమార్, ఏపీఎం గౌరీశంకర్ రైతులు పాల్గొన్నారు.

ఘనంగా నారసింహ జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని రామాలయం సమీపంలో అత్యంత పురాతన శ్రీ కూర్మనారసింహ స్వామి దేవాలయంలో 4, 5 తేదీలలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వమించనున్నట్టు ఆలయ నిర్వాహకులు పూజారి రమణయ్య పంతులు తెలిపారు. నారసింహ స్వామి జయంతిని పురస్కరించుకుని స్వామికి విశేష అభిషేకం, శుక్రవారం శ్రీకూర్మ జయంతి, స్వాతి నక్షత్రము, వ్యాస పూర్ణిమ హెూమం, 108 పుష్పాలతో అష్టోత్తర నామార్చన కార్యక్రమాలను ఘనంగా నిర్వహిం చనున్నట్టు తెలిపారు. కూర్మ నారసింహ స్వామి జయంతి కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ పూజారి రమణయ్య పంతులు కోరారు.

జక్కన్నపేటలో వైభవంగా నృసింహ జయంతి



కల్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శశి, నాక్ అధికారి బిక్షపతి

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

నృసింహ జయంతి పురస్కరించుకొని హవేలి ఘనపూర్ మండలం జక్కన్నపేట కొండపై స్వామివారి కల్యాణోత్సవం కన్నుల పండువగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు విఠల్‌రావ్, హన్మంత్ రావుల ఆధ్వర్యంలో నిర్వహించగా నాక్ రాష్ట్ర అధికారి బిక్షపతి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, సునీత దంపతులు, గ్రామస్తులు, వివిధ గ్రామాల భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. తీర్థ ప్రసాదం అనంతరం అన్నదానం చేశారు. సాయంత్రం స్వామివారికి శకట భ్రమణోత్సవ, ఎడ్లబండ్లతో ఊరేగింపు నిర్వహించారు.

వధూవరులను ఆశీర్వదించిన జడ్పిటిసి

నవ తెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలోనీ రేణుక ఫంక్షన్ హాల్లో మాజీ వార్డ్ మెంబర్ మాసుల సిద్ధ రాములు కుమార్తె వివాహానికి హాజరైన నిజాంపేట్ మండల జడ్పిటిసి పంజా విజయ్ కుమార్ వధూవరులను దీవించి ఆశీర్వదించారు వారితోపాటు చల్మెడ సర్పంచ్ నరసింహ రెడ్డి ఉపసర్పంచ్ తుమ్మల రమేష్ ముదిరాజ్ మండల అధ్యక్షులు జాల పోచయ్య ఎమ్మార్పీఎస్ గరుగుల శ్రీనివాస్ వెల్దుర్తి వెంకటేశం గౌడ్ నిజాంపేట వార్డ్ మెంబర్ ఆముదం రాజు సాక్షి రిపోర్టర్ భరత్ రెడ్డి ,జాల శ్రీకాంత్ , తాడెం శ్రీకాంత్, తదితరులు బి ఆర్ ఎస్ నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించినారు.


కర్ణాటకలో తిరిగి బీజేపీ ప్రభుత్వం ఖాయం

నవతెలంగాణ-సంగారెడ్డి




కర్ణాటకలో తిరిగి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ రావు దేశ్‌పాండే అన్నారు. కర్ణాటక రాష్ట్రం హడగలి నియోజకవర్గంలో లింగనాయక హలి, తండాలో జరిగిన బూతు స్థాయి కార్యకర్తల సమావేశంలో హడగలి అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ రావు దేశ్ పాండే హాజరై మాట్లాడారు. కర్ణాటకలో అభివృద్ధి సంక్షేమ పథకాలే బీజేపీని గెలిపిస్తుందన్నారు. మోడీ నాయకత్వంలో కర్ణాటకను నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తారని కర్ణాటక ప్రజలు తిరిగి బీజేపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి బీజేపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుని మృతి



నవతెలంగాణ-టేక్మాల్ : టేక్మాల్ గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు చల్లవీర్ సంగప్ప గురువారం ఆయన స్వగృహంలో మృతి చెందారు. స్వాతంత్రానంతరం ఆయనకు స్వాతంత్ర పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని, భారత ప్రభుత్వం ఇచ్చే అన్ని సత్కారాలను అందజేసింది. మనసులో ఆపద సమయంలో స్పందించే గుణం ఆయనలో అందరూ మెచ్చే గుణమని పలువురు కొనియాడారు. చల్ల వీర్ సంగం మృతి చెందిన వార్తను తెలుసుకున్న మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ పార్థివదేహాన్ని సందర్శించి వాళ్ల కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు గైర్హాజర్



నవతెలంగాణ-వెల్దుర్తి

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు అయిన సర్పంచులు, ఎంపీటీసీలు గైరాజరైనట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు ఐకెపి సిబ్బంది ఈజీఎస్ సిబ్బంది పాల్గొనగా, మైపాల్ రెడ్డి శిక్షణ ఇచ్చారు.

వీవోఏల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- జడ్పీ చైర్‌పర్సన్‌కు వీవోఏల వినతి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



ఐకేపీలో విధులు నిర్వహిస్తున్న వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి గుర్తింపు కార్డులను అందజేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె నేటికి 17వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గురువారం తెలంగాణ వీవోఏల సంఘం జిల్లా సంఘం ఆధ్వర్యంలో మనోహరాబాద్ మండల కేంద్రంలోని జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ క్యాంపు కార్యాలయంలో చైర్‌పర్సన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఐకేపి వీవోఏల సంఘం జిల్లా అధ్యక్షులు సాయాగౌడ్ మాట్లాడుతూ ఐకేపిలో గ్రామ స్థాయిలో మహిళా సంఘాలకు సేవలందిస్తున్నట్టు తెలిపారు. అయినప్పటికి తమ సేవలను ప్రభుత్వం గుర్తించి తమ న్యాయమైన కోరికలను తీర్చాలని ఆయన కోరారు. అలాగే వీవోఏలకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, అలాగే హెచ్ఆర్ పాలసీని వర్తింప చేయాలని, వేతనాన్ని వ్యక్తిగత ఖాతాలోనే జమచేయాలని డిమాండ్ చేశారు. సెర్ప్ నుంచి వీవోఏలకు గుర్తింపు కార్డులను జారీ చేయాలని, జీవో నంబర్ 58ని సవరిస్తూ అనెగ్జర్ 5ను రద్దు చేయాలన్నారు. సాధారణ, ప్రమాద బీమాను వర్తింప చేయాలని, ఆరోగ్య భీమాను కల్పించి హెల్త్ కార్డులను జారీ చేయాలన్నారు. హెచ్ఎస్‌జి లైవ్ మీటింగ్ గ్రేడింగ్ విధానం రద్దు చేయాలని, వీవోఏలకు సీసీలుగా పదోన్నతులను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ మాట్లాడుతూ స్టాండింగ్ కమిటీ సమావేశంలో కూడా వీవోఏల సమస్యలపై చర్చించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలను తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్టు హమీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి స్వరూప, కోషాధికారి, సంఘం అధ్యక్షురాలు కవిత, కార్యదర్శి శోభ, కోషాధికారి సంతోష, సహయ కార్యదర్శి స్వప్న, ఉపాధ్యక్షురాలు సంతోష, సభ్యులు రేణు, రేఖ, స్వరూప, ఎల్లమ్మ, సత్యలక్ష్మి, మల్లేస్, అంజమ్మ శ్రీలత, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మేడే ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వారోత్సవాలు



నవ తెలంగాణ-మెదక్ టౌన్ : మేడే ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు మేడే వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కోశాధికారి నర్సమ్మ తెలిపారు. అందులో భాగంగానే శుక్రవారం మే 5వ తేదీన సాయంత్రం 4.00 గంటలకు మెదక్ కేవల్ కిషన్ భవనం (సీఐటీయూ కార్యాలయం)లో కవి సమ్మేళనం ఉంటుందని తెలిపారు. శ్రమను గూర్చిన అంశాలపై కవితలు, పాటలు, వ్యాసాలు రాయవచ్చని తెలిపారు. పాడడం, కవితలు వినిపింవచ్చున్నారు. కళాభిమానులు, కవులు, కళాకారులు రచయితలు, వాగ్గేయ కారులు, పాటలు పాడేవారు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని కోరారు.

యువకుడి అదృశ్యం



నవతెలంగాణ-మెదక్ రూరల్ : యువకుడు అదృశ్యమైన సంఘటన మెదక్ మండలం మాంబోజిపల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గంజి నర్సింలు(26) ఈ నెల 3 వ తేదీన ఇంట్లో నుంచి ఆటో నడుపుకుంటూ బయటకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. సోదరుడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సామ్య తండాకు ఎల్ఈడీ లైట్ల బహుకరణ

నవతెలంగాణ-నర్సాపూర్



శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్కుల గ్రామపంచాయతీ పరిధిలోని సామ్యతండాకు జిల్లా పరిషత్ ఆర్థిక, ప్రణాళిక సంఘం సభ్యులు, శివ్వంపేట జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త ఎల్ఈడీ లైట్లను అందజేశారు. తన స్వంత డబ్బులతో రూ.25 వేల విలువ గల ఎల్ఈడీ లైట్లను గురువారం తండా నాయకులకు శివ్వంపేటలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మహేష్ గుప్త అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మహేష్ గుప్త మాట్లాడుతూ గిరిజన తండాల అభివృద్ధికి తనవంతు సహకారం తప్పకుండ అందిస్తానన్నారు. సామ్య తండా అభివృద్ధికి అవసరమైన సహాయ, సహకారాలను అందిస్తానన్నారు. అడిగిన వెంటనే కాదనకుండా తన స్వంత డబ్బులతో ఎల్ఈడీ లైట్లను అందించిన జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తకు సామ్యతండావాసుల తరుపున తండా నాయకులు కిషన్ నాయక్, జగన్ నాయక్, గోపాల్ నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ వంజరి కొండల్, దొడ్ల అశోక్, యాదగిరిరావు, ఖదీర్, పోచగౌడ్, పత్రాల త్రినేష్ గౌడ్, వజ్ర హరీష్, జోగని నవీన్, చిన్నగొట్టిముక్కుల గ్రామ కమిటీ అధ్యక్షులు సలీమ్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-రేగోడు : గ్రామ పంచాయితీ కార్మికులకు జీతాలు పెంచడం పట్ల బి ఆర్ఎస్ నాయకులు గ్రామపంచాయతీ కార్మికుతో కలిసి రేగోడ్ గాంధీ విగ్రహం వద్ద సీఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఆర్ఎస్ నాయకులుమాట్లాడుతూ తమ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బుచ్చయ్య, మండల ప్రధాన కార్యదర్శి రమేష్, సర్పంచుల పోరం మండల అధ్యక్షులు రవీందర్, బీఆర్ఎస్ పార్టీ రేగోడు గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్, ఎంపిటిసి నరసింహులు, పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, సర్పంచ్ నర్సింలు, మాజీ కోఆప్షన్ మోయిజోద్దీన్, రేగోడ్ మాజీ సర్పంచ్ గోపాలకృష్ణ యాదవ్, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు వినోద్ కుమార్, నాయకులు కృష్ణ మూర్తి యాదవ్, గుర్నాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

యువత స్వయం ఉపాధిపై దృష్టి పెట్టాలి

- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



యువత స్వయం ఉపాదిపై దృష్టి సారించి ఉపాధిని పొందాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మనోహరాబాద్ మండలంలోని దండుపల్లిలో కోనాయిపల్లి గ్రామానికి చెందిన భాస్కర్, నాగేష్‌లు స్టీల్ షాపును ఏర్పాటు చేసుకోగా వంటేరు ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాదిపై కూడా దృష్టి సారించాలని సూచించారు. ప్రతి ఒకరికి ఉద్యోగాలు రావాలంటే సరికాదని బ్యాంకుల ద్వార రుణాలను పొంది దుకాణాలను ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్‌ముదిరాజ్, రంగాయిపల్లి సర్పంచ్ నాగభూషణం, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్‌ముదిరాజ్, కోనాయిపల్లి ఉపసర్పంచ్ మన్నె ధర్మేందర్, కూచారం నరేష్‌ముదిరాజ్, తూప్రాన్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కావేరిగారి భగవాన్‌రెడ్డి, నాయకులు పంజా భిక్షపతి, చింతల ఆనంద్, భాను ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పంట రుణాలను మాఫీ చేయాలి

నవతెలంగాణ-రేగోడు

లక్ష వరకు ఉన్న పంట రుణాలను వెంటనే ప్రభుత్వం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి సర్దార్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు పంటల కోసం తీసుకున్న లక్ష రూపాయలను మా పి చేస్తామని ఎన్నికల అప్పుడు కెసిఆర్ అన్నారని గుర్తు చేశారు. ఇప్పటికి నాలుగున్నర సంవత్సరాల గడిచినప్పటికీ 50వేల లోపు ఉన్నవారికి మాత్రమే రుణమాఫీ చేశారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల అప్పుడు ఇచ్చిన హామీ మేరకు లక్ష వరకు పంట రుణాలు మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నెలాఖరులోగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలి



నవ తెలంగాణ నర్సాపూర్

ఈనెల చివరి వరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తిచేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షీ షా పంచాయతీరాజ్ శాఖ అధికారులకు కాంట్రాక్టర్ కు సూచించారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని వెల్దుర్తి వెళ్లే మార్గంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షీ షా, మెదక్ అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ తో కలిసి సందర్శించి పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలో నిర్మిస్తున్న 252 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులు చివరి దశకు చేరాయి అన్నారు. ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో పెండింగ్ లో ఉన్న కిటికీలు,ఎలక్ట్రిషన్ , పెయింటింగ్, ప్లంబింగ్ వంటి మిగిలిపోయిన చిన్న చిన్న పనులను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేస్తూ మౌలిక సదుపాయాలతో పాటు పరిసర ప్రాంతాలను చదును చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ పంచాయతీరాజ్ శాఖ అధికారులకు కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయత్ రాజ్ ఈఈ సత్యనారాయణ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ వెంకట గోపాల్, తహశీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో మార్టిన్ లూథర్ ,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-నార్సింగి



మెదక్ జిల్లా డీసీసీ కార్యాలయంలో మెదక్ జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్ గౌడ్‌ను నార్సింగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మండల అధ్యక్షునిగా నియమించినందుకు పార్టీ నాయకులకు ముఖ్యంగా కంఠారెడ్డి తిరుపతి రెడ్డికి, దుబ్బాక శాసనసభ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా నియమించినందుకు తాను మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. పెద్దల నమ్మకాన్ని వమ్ము కానివ్వనని, అన్ని గ్రామాల ప్రజలతో కలిసి ప్రతి గ్రామంలో పార్టీ ముందుజలో ఉండేలా కృషి చేస్తానన్నారు. వచ్చే ఎన్నికలలో దుబ్బాక నియోజకవర్గం, మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీతో కలిసి రావాలని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయానికి తోడ్పడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షునితో పాటు డీసీసీ జిల్లా అధ్యక్షుడు పల్లె రామచందర్ గౌడ్, డీసీసీ నాయకుడు యాదగిరి యాదవ్, డీసీసీ సభ్యుడు ఆమండ్ల ఆంజనేయులు, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కేశవులు, జిల్లా యూత్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మైనారిటీ మండల నాయకుడు ఎండి రఫీఖ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శంకర్ నాయక్‌తో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి



నవతెలంగాణ-వెల్దుర్తి

విద్యుత్ షాక్ గురై గేదె మృతి చెందిన సంఘటన మండల పరిధిలో బండ పోచంపల్లి గ్రామంలో సాయంత్రం చోటు చేసుకుంది. యజమాని పద్మారావు రోజువారిలాగే మేతకు కొట్టుకపోయి ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో గాలి దుమారానికి తెగిపోయి ఉన్న విద్యుత్ వైరుపై గేదె కాలు పెట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్టు తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే గేదె మృతి చెందినట్టు బోరున విలపించారు. గేదె విలువ సుమారు రూ 65 వేలు ఉంటుందన్నారు. విద్యుత్ అధికారులు నష్ట పరిహారం చెల్లించాలని కోరారు.

వర్షాలకు నష్టపోయిన వరి రైతులను ఆదుకోవాలి



నవ తెలంగాణ-టేక్మాల్

గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు. కౌలు రైతులకు పంట నష్టపరిహారం అందించాలని గురువారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హారేదీప్ సింగ్‌కు టేక్మాల్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ నాయికోటి సుప్రజ భాస్కర్ వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వరి, మొక్క జొన్న పంటల రైతులు భారీగా నష్టపోయారు. కావున అధికారులు సత్వరమే వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందించి రైతులకు పంట నష్ట పరిహారం అందేలా చూడాలని కోరారు. అలాగే వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను కొనుగోలు చేసి మద్దతు ధర అందేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పట్నం ప్రమీల, వార్డు మెంబర్లు మెరుగు మల్లేశ్వరి బాలకృష్ణ, సలావుద్దీన్. పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవతెలంగాణ-కొల్చారం



మండల పరిధిలోని కొంగోడు గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ ఆలయంలో గురువారం వార్షికోత్సవంలో భాగంగా విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి తోపాటు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డిలు హాజరయ్యారు. అనంతరం విగ్రహ ప్రతిష్టాపనలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని మొక్కుకున్నట్లు తెలిపారు. అలాగే సీఎం కేసీఆర్ సారధ్యంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ నియోజకవర్గం దినదినాభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుక్కునూరు మంజుల సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ ఉదయ వేమారెడ్డి, అంసానిపల్లి సర్పంచ్ మన్నె శ్రీనివాస్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పెద్దమ్మ దేవాలయ నిర్మాణానికి సహకారం అందిస్తాం

ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్ : మండలంలోని అల్లీపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించతలపెట్టిన శ్రీపెద్దమ్మ దేవాలయ నిర్మాణానికి తమవంతు సహకారం అందిస్తామని ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు, శివ్వంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డిలు తెలిపారు. గ్రామ శివారులో జరుగుతున్న పెద్దమ్మ ఆలయ నిర్మాణ పనులను అల్లీపూర్ సర్పంచ్ పిట్ల సుగుణ శ్రీనివాస్‌తో కలిసి వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మాట్లాడుతూ గ్రామాలలో ఆధ్యాత్మికత కోసం నూతనంగా ఆలయాలు నిర్మించడం గొప్ప విషయమన్నారు. అల్లీపూర్ గ్రామంలో పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ఆలయ కమిటీ సభ్యులను అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎమ్.నాగేశ్వరరావు, ఆకుల శ్రీనివాస్, డీలర్ జగన్ రెడ్డి, ఉపసర్పంచ్ దస్రు నాయక్, నాయకులు సాధు రాములు, సాదు చిన్న కృష్ణ, పిట్ల శివరాములు, బైకని గోపాల్, సత్తయ్య, నిమ్మల నెల్సార్, మంగలి మల్లేశం,పాల్గొన్నారు.



వెంటవెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి



- డీఆర్డీఓ చంద్ర మోహన్ రెడ్డి అదేశాలు
- బెజ్జంకి, గాగిల్లపూర్, రేగులపల్లి కొనుగోలు కేంద్రాల సందర్శన

నవతెలంగాణ-బెజ్జంకి

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు ఉండకుండా తగు నిబంధనలు పాటిస్తూ ధాన్యాన్ని తూకం వేసి వెంటవెంటనే మిల్లులకు తరలించాలని డీఆర్డీఓ చంద్ర మోహన్ రెడ్డి కొనుగోలు కేంద్రాల నిర్వహకులను అదేశించారు. గురువారం మండల కేంద్రంతో పాటు గాగిల్లపూర్, రేగులపల్లి గ్రామాల్లోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఆర్డీఓ చంద్ర మోహన్ ఎంపీడీఓ రాముతో కలిసి సందర్శించి కొనుగోళ్ల తీరును పరిశీలించారు. గాగిల్లపూర్ గ్రామంలో నర్సరీని పరిశీలించి మొక్కల పెంపకం తీరను అభినందించారు. సర్పంచ్ అన్నాడీ సత్యనారాయణ రెడ్డి, ఎంపీటీసీ కొమిరే మల్లేశం, ఉప సర్పంచ్ బామండ్ల తిరుమల, ఏపీఓ నవీన్ కుమార్, టీఏ జహంగీర్, నరేందర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీత్ రెడ్డి, పీల్డ్ అసిస్టెంట్ బుర్ర రాములు, అయా కొనుగోలు కేంద్రాల నిర్వహకులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే కేసీఆర్ లక్ష్యం



- ఎంపిపి శ్రీదేవి చంద్రరావు

నవతెలంగాణ -సిద్దిపేటరూరల్

ప్రజల ఆరోగ్యమే కేసిఆర్ లక్ష్యమని ఎంపీపీ శ్రీదేవి చంద్రరావు అన్నారు. గురువారం సిద్దిపేట రూరల్ మండలం మాచపూర్ గ్రామంలో రెండవ విడత ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శరీర అవయవాలలో అతి ముఖ్యమైనది కన్ను కాబట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టిలోపం నివారణ అరికట్టాలని ఉద్దేశంతో రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా మన ఇంటి వద్దకే వచ్చి కంటి పరీక్షలు చేసి అవసరమైతే ఆపరేషన్లకు కూడా ఉచితంగానే చేస్తారన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కంటే వెలుగును ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంజా బాగ్యాలక్ష్మీ బాలయ్య, ఎంపిడిఓ సమ్మిరెడ్డి, ఎంపీఓ హరిప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు యాదగిరి,

రైతులను పట్టించుకోని ప్రభుత్వాలు ఉన్నా లేనట్టే

- డీసీసీ జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

ఇటీవల అకాల వర్షాలతో సతమతమవుతున్న రైతులను పట్టించుకోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నా లేనట్టే అని డీసీసీ జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ అన్నారు. గురువారం అక్బరుపేట మండల పరిధిలోని పోతారెడ్డిపేట గ్రామంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు నష్టపోయిన రైతుల పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో రైతులు ఆగమవుతున్నారని వడగండ్ల వాన, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు రూ.30 వేల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలు మండలంలో పూర్తి స్థాయిలో ప్రారంభించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. కొనుగోలు ఆలస్యం చేయడంతో ఐకేపీ సెంటర్లలో వడ్లు మొలకెత్తుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఓట్ల కోసం వాడుకొని గద్దెనెక్కిన తర్వాత వారిని పట్టించుకోవడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. మండల వ్యాప్తంగా కొన్ని గ్రామాలలో సెంటర్లను ప్రారంభించి వదిలేసారని కొనుగోళ్లు ప్రారంభించకుండా కాలయాపన చేస్తే రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులను ఏకం చేసి ఉద్యమిస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు.



రైతులను ఆదుకోవాలి

అకాల వర్షం కారణంగా చేతికందిన పంటల వివరాలను అధికారులు పూర్తి స్థాయిలో నమోదు చేసుకుని రైతులను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని డీసీసీ జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ కోరారు. గురువారం ఏఈవో తో కలిసి ఇటీవల నష్టపోయిన రైతుల పేర్లను నమోదు చేయించారు. కార్యక్రమంలో ఆయన వెంట పలువురు రైతులు ఉన్నారు

రైతులకు ఇబ్బంది లేకుండా చేయాలి



నవతెలంగాణ-నంగునూరు

వడ్ల కొనుగోలు కేంద్రాల్లో వెంటవెంటనే ధాన్యం తూకం వేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డిలు తెలిపారు. గురువారం నంగునూరు మండలంలోని గట్లమల్యాల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఆయనతో పాటు రాష్ట్ర ఆయిల్ ఫామ్ సోసైటి రైతు ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, సర్పంచ్ తిప్పని రమేష్, ఎంపీటీసీ బెదురు తిరుపతి, నాయకులు వేణు, జే.రాములు, శ్రీకాంత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పూర్ణ భక్తితో లక్ష్మినరసింహ స్వామి జయంతి



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని స్థానిక లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గురువారం లక్ష్మీనరసింహస్వామి జయంతి వేడుకను ఆలయ పాలకవర్గ కమిటీ ఆధ్వర్యంలో పూర్ణ భక్తితో వైభవంగా నిర్వహించారు. చైర్మన్ బండారి రాములు, సర్పంచ్ ద్యావనపల్లి మంజుల దంపతులు, కమిటీ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

గుండెపోటుతో కాంగ్రెస్ కార్యకర్త మృతి

- బాధిత కుటుంబానికి ఓదార్చిన ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్
- బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం



నవ తెలంగాణ -దౌల్తాబాద్

మండల పరిధిలోని ముత్యంపేట గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త ముత్యాల రామచంద్రయ్య హైమత్‌నగర్ చౌరస్తాలో గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకొని ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఉద్దేశించిన మాట్లాడుతూ రామచంద్రయ్య బతికున్న కాలంలో కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మృతి చెందిన రామచంద్రయ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి రాజు, రాయపోల్ చింతకింది మంజూర్ అసిఫ్ మల్లయ్య రామచంద్రం పాల్గొన్నారు

దేవాలయంలో హనుమాన్ స్వాముల మహాభజన



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్‌లోని వాగుగడ్డ హనుమాన్ దేవాలయంలో గురువారం హనుమాన్ స్వాములు హనుమాన్ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా భజన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇటిక్యాల సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ స్వామి మాట్లాడుతూ కేసరి హనుమాన్ ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని హనుమాన్ మాలధారణ వల్ల శుభం కలుగుతుందన్నారు. నిష్టతో హనుమాన్ మాల ధారణ చేసి 40 రోజులు భక్తితో హనుమాన్ స్వామిని పూజించిన వారికి కోరిన కోర్కెలు నెరవేరుతాయని, గజ్వేల్ వాగు గడ్డ హనుమాన్ దేవాలయం భక్తుల పాలిట కొంగు బంగారంగా వెలుగొందుతూ దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవాలయం అధ్యక్షులు నాయిని ప్రతాప్ రెడ్డి సెక్రటరీ దోమకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి జయసింహారావు, హనుమాన్ భక్తులు ప్రసాద్, రాజు, రాజేశ్, శంకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

శేషవాహనంపై ఊరేగిన వరదరాజుల స్వామి



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని వర దరాజపూర్ గ్రామంలోని రెండో కంచిగా పిలువ బడే వరదరాజుల స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం నిర్వహించే శ్రీ శ్రీ శ్రీ భూనీళా సమేత వరదరాజుల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం భూనీళా సమేత వరదరాజల స్వామి ఉదయం ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రోశ్చరణాల మధ్య అంగరంగ వైభవంగా శేష వాహనంపై గ్రామ ప్రధాన వీధి గుండా హనుమాన్ దేవాలయం వరకు ఊరేగారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పాల ప్రవీణ్ కుమార్, ఆలయ పూజారులు వర్దాచారి, గోపాల చారి, పురుషోత్తం చారి, వరదరాజుల స్వామి దేవాలయ భక్తులు గ్రామస్తులు తదితరులున్నారు.

బాధితులకు ఫోన్ల అప్పగింత



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సిఈఐఆర్ ద్వారా కనుక్కొని, బాధితులకు పోలీసులు అప్పగించారు. దుబ్బాక ఎస్సై బత్తుల మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం గంభీర్ పూర్ గ్రామానికి చెందిన నీరటి చిన్న ఎల్లయ్య, చీకోడ్ గ్రామానికి చెందిన బండ రాజు తమతమ ఫోన్లను పొగగొట్టుకోవడంతో దుబ్బాక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు .ఈ క్రమంలో ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన వెబ్సైట్లో ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో ఫోన్ల యొక్క ఐఎంఈఐ నెంబర్ను ఎంటర్ చేసి బ్లాక్ చేశారు. వెంటనే ఫోన్ దొరికిన వ్యక్తులు దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో ఈ వెబ్సైట్ ద్వారా వారి వివరాలతో కూడిన సమాచారం పోలీసులకు చేరింది. సమాచారం అందుకున్న పోలీసులు ఫోన్లు దొరికిన వ్యక్తి నుంచి ఫోన్‌లను స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తికి దుబ్బాక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మహేందర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎవరైతే ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్‌ను నేరుగా బ్లాక్ చేయవచ్చుని, తద్వారా కోల్పోయిన ఫోన్‌ను తిరిగి తొందరగా పొందుతారని ఎస్సై తెలిపారు.

వైభవంగా బొండ్రాయి ప్రతిష్టాపన

- ప్రత్యేక పూజలు చేసిన సర్పంచ్, గ్రామస్తులు
- దర్శించుకున్న ఆరేపల్లి, కవ్వంపల్లి



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గూడెం గ్రామంలో బొండ్రాయి ప్రతిష్టాపన గురువారం వైభవంగా జరిగింది.గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న బొండ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలు గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామానికి మూలస్థంభాలుగా ప్రసిద్ధి గాంచిన బొండ్రాయి విగ్రహాలకు సర్పంచ్ దేవ రాజశ్రీ దంపతుల ఆధ్వర్యంలో అర్చకులు నాగసాయి శర్మ ప్రత్యేక పూజలు చేయగా డప్పు చప్పుల్లతో ఊరేగింపుగా తీసుకువేళ్లి గ్రామ మద్యలో ఏర్పాటుచేసిన స్థలంలో బొండ్రాయి విగ్రహలను ప్రతిష్టాపన చేశారు. మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్,కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లాధ్యక్షుడు, మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జీ కవ్వంపల్లి సత్యనారాయణ బొండ్రాయి ప్రతిష్టాపనలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. అనంతరం గ్రామం చుట్టుపక్కల పంబాల ఆధ్వర్యంలో సుమారు 12 గంటల అష్టదిగ్బందనం ఏర్పాటు చేశారు. వార్డ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని గాజులపల్లి, శేరిపల్లి బందారం, దీపాయంపల్లి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను గురువారం ఏర్పాటు చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు అన్నారెడ్డిగారి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పట్ల ప్రత్యేక చొరవతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి గిట్టుబాటు మొదటి రకానికి ధర రూ.2060లు, రెండో రకానికి రూ.2040ల గిట్టుబాటు ధర కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. కొంతమంది దళారులు పని కల్పించుకొని గ్రామాలలో అన్నదాతలను మోసం చేయడానికి ప్రయత్నాలు గతంలో జరిగాయని ఆయన అన్నారు అలాంటివి జరగకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గాజులపల్లి సర్పంచ్ అప్పవారి శ్రీనివాస్, శేరుపల్లి -బందారం సర్పంచ్ వంచ స్వప్న జనార్ధన్ రెడ్డి, సర్పంచ్ దేవుడి లావణ్య నరసింహారెడ్డి, శేరిపల్లి బంగారం ఎంపీటీసీ జోడు నవీన్ కుమార్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలవర్గ సభ్యులు బుద్ద రమేష్, మల్లేశం గౌడ్, చిక్కుడు సత్యనారాయణ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి మల్లేశం, సుధాకర్, కరుణాకర్, కార్యాలయ సిబ్బంది కృష్ణ, స్వామి గౌడ్,మహబూబ్, ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ ప్రజలందరు కంటి పరీక్షలు చేసుకోవాలి.



నవతెలంగాణ-తొగుట

గ్రామ ప్రజలందరు కంటి పరీక్షలు చేసుకోవాలని సర్పంచ్ దామరంచ ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మల్లన్నసాగర్ ముంపు గ్రామం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని ఆర్ అండ్ ఆర్ ఏటీగడ్డ కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అనేక మంది కంటి సమస్యలతో బాధ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలకు కంటి వెలుగు ద్వారా ఎంతో మేలు చేకూరుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన, ఆపై వయసు కలిగిన వారందరు కంటి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ప్రయివేటు ఆసుపత్రికి వెళ్లే స్తోమత లేనివారు ఈ శిబిరం ద్వారా కంటి పరీక్షలు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ మాజీ చైర్మన్ కూరకుల మల్లేశం, డాక్టర్ సాగారిక, హెల్త్ సూపర్వేజర్ శ్యామల, అప్తో మెట్రిస్టు లావణ్య, డాటా ఎంట్రీ ఆపరేటర్ పర్జాన, ఏఎన్ఎంలు సుజాత, నీల, ఆశా కార్యకర్తలు ఉమా రాణి, భాగ్యలక్ష్మి, రేణుకా, మంజుల, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కళాబృందంచే కనువిప్పు



నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశానుసారంగా నంగునూరు మండలం రాంపూర్ గ్రామంలో బుధవారం రాత్రి పోలీస్ కళాబృందంచే కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. రాజగోపాలపేట ఎస్సై ఎల్. రాజు గౌడ్ కనువిప్పు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చిన్నచిన్న ఆస్తి తగాదాలకు పోయి ప్రాణాలు తీసుకోవద్దని, క్షణికావేశంలో చేసే పొరపాట్లు మనిషి జీవితాన్ని మొత్తాన్ని మార్చేస్తాయని పేర్కొన్నారు. సామాజిక రుగ్మతలు, సమాజంలో జరుగుతున్న మంచి చెడులు, బాలికల మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు, సైబర్ నేరాలు తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వారు ఫోన్ చేస్తే లేపవద్దని, వారు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దని తెలిపారు. మన బ్యాంకు డీటెయిల్స్, ఆధార్ కార్డ్, పిన్ నంబర్ తదితర వివరాలు తెలుపవద్దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆనగోని లక్ష్మీ ఎల్లా గౌడ్, ఉపసర్పంచ్ బిక్షపతి, ఎంపీటీసీ నితిన్ కుమార్, ఏఎస్ఐ నితిన్ పవార్, ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, కళాబృందం సిబ్బంది బాల్ నర్స్, రాజు, రవీందర్, తిరుమల, నాయకులు పర్శరాములు గౌడ్, ఎనగందుల యాదగిరి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసును క్రమబద్ధీకరించాలి

- కాంగ్రెస్ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ సూర్యవర్మ



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసులను రెగ్యులరైజ్ (క్రమబద్ధీకరణ) చేసేవరకు వారి ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ తన సంపూర్ణ మద్దతు అందజేస్తుందని కాంగ్రెస్ జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ డాక్టర్ సూర్య వర్మ, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కో కన్వీనర్ నాయిని నర్సింహారెడ్డి అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు గురువారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆందోళన చేస్తున్నా సీఎం కేసీఆర్ ఉలుకూ పలుకు లేకుండా ఉన్నాడన్నారు. మూడు సంవత్సరాల ప్రొబేషన్ కాలాన్ని నాలుగు సంవత్సరాలకు పొడిగించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అన్ని సమస్యలు భరిస్తూ విధులు నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు తమ సర్వీసులు క్రమబద్ధీకరించబడతాయని ఆశతో పని చేస్తున్నారన్నారు. ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సామల సంతోష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి జంగోని శ్రీనివాస్ గౌడ్, నాయకులు మిద్దె ప్రసాద్, గొడుగు దిలీప్ , మోతే కుమార్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

రైతుల కష్టాన్ని దోచుకునేందుకు మిల్లర్లతో బీఆర్ఎస్ కుమ్మక్కు

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఆరుగాలం కష్టపడి పండించిన రైతుల కష్టాన్ని దోచుకునేందుకు మిల్లర్లతో బీఆర్ఎస్ నాయకులు కుమ్మక్కై, కటింగ్‌ల పేరుతో దోపిడీ చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు ఆరోపించారు. గురువారం హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని కాంటలు పెట్టిన తర్వాత మిల్లర్లు క్వింటాళ్ల క్వింటాలు కటింగ్ చేస్తున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలలో తేమ చూసుకున్న తర్వాతనే కాంటాలు జరుగుతున్నప్పటికి మిల్లర్లు కట్టింగులు ఎందుకు చేస్తున్నారని మండిపడ్డారు. కటింగ్‌ల పేరిట దోపిడీ చేస్తుంటే ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు కనబడడం లేదా అని ప్రశ్నించారు. రైతు రాజ్యం అని చెప్పుకునే ఈ ప్రభుత్వం రైతుల కష్టాన్ని దోసుకుంటున్నారని విమర్శించారు. అదనపు కటింగ్ లు చేస్తున్న మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బూరుగు కిష్ట స్వామి, వెన్నె రాజు తదితరులు పాల్గొన్నారు.

భద్రాచల ముత్యాల తలంబ్రాలు అందుకున్న చెలిమి ఫౌండేషన్



నవతెలంగాణ-గజ్వేల్

భద్రచల దేవస్థానం వారి ముత్యాల తలంబ్రాలు గురువారం శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో చెలిమి ఫౌండేషన్ బృందం వారికి అందజేశారు. సంస్థ అధ్యక్షులు రామకోటి రామారాజు మాట్లాడుతూ ముత్యాల తలంబ్రాలు మన పట్టణానికి రావడం మన అదృష్టమన్నారు. భవన్నామస్మరణతో ఏదైనా సాధించ వచ్చున్నారు. చెలిమి ఫౌండేషన్ వాళ్ళు చేస్తున్న సేవలు అమోఘమన్నారు. ఈ కార్యక్రమంలో చెలిమి ఫౌండేషన్ అధ్యక్షులు గుర్రం తులసీదాస్, యాదగిరి, కిరణ్, దొంతుల ఆనంద్, గుంటుకు శ్రీనివాస్, ఆంజనేయులు, రమేశ్, నర్సింలు, శ్రీనివాస్, ప్రదీప్, సంతోష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆదర్యపడొద్దు తడిసిన ధాన్యాన్ని కొంటాం

ఎంపీపీ శ్రీదేవి చందర్రావు



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

రైతులు ఆదర్యపడొద్దు తడిసిన ధాన్యాన్ని కొంటామని ఎంపీపీ శ్రీదేవి చందర్రావు అన్నారు. గురువారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని బండ చర్లపల్లి గ్రామాలలో పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా పంటలు దెబ్బతినడం చాలా బాధాకరమని, నష్టపోయిన రైతులు ఏఈఓ ద్వారా పేరు నమోదు చేసుకొని ప్రభుత్వ సాయం పొందాలన్నారు. ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నల్ల నరేందర్ రెడ్డి, మచ్చ వేణుగోపాల్ రెడ్డి, వీణ దశరథం , రైతు బంధు సమితి మండల అధ్యక్షులు మొక్కిళ్ళ మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు మేకల మృత్యువాత



నవతెలంగాణ-బెజ్జంకి

పిడుగుపాటుకు మేకలు మృత్యువాత పడిన ఘటన మండల పరిధిలోని దాచారం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికుడు సన్నాయి రామచంద్రం మేకలను జీవానోపాధిగా ఎంచుకుని జీవనం సాగిస్తున్నాడు. తోటపల్లి ఆన్ రిజర్వాయర్ శివారు ప్రాంతంలో నిత్యం మేకలను మేపుతూ ఉంటాడు. యథావిధిగా గురువారం మధ్యాహ్న సమయంలో రామచంద్రం భోజనం చేస్తుండగా మేకలు చలి పిడుగుపాటుకు గురై మృత్యువాత పడ్డాయి. సమచారం తెలుసుకున్న ఎంపీటీసీ కొలిపాక రాజు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన రామచంద్రం మేకల తోనే జీవానోపాధి సాగిస్తున్నాడని, పిడుగుపాటుకు గురై మేకలు మృత్యువాత పడడంతో జీవానోపాధి కోల్పోయాడన్నారు. ప్రభుత్వం చేయూతనందించి అదుకునేలా స్థానిక ప్రజాప్రతినిధులు చోరవ చూపాలని సూచించారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-నంగునూరు

ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డిలు అన్నారు. గురువారం నంగునూరు మండల పరిధిలోని గట్లమల్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ తిప్పని రమేష్, రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు సోసైటి ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, మండల వైస్ ఎంపీపీ కర్ణ కంటి రేణుక వేణుగోపాల్, ఎంపీటీసీ బెదురు తిరుపతితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి నేత్ర వైద్యం చేయించుకోలేకపోతున్నారనే ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామాల వారిగా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచిత చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. గ్రామంలోని 18 సంవత్సరాలు నిండిన వారందరికీ ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి అక్కడికక్కడే కళ్లద్దాలు ఇవ్వడం అందజేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో పదిహేను రోజులపాటు ఇక్కడ వైద్య శిబిరం కొనసాగుతుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బుద్ధి తిరుపతి, మండల యూత్ అధ్యక్షులు సందబోయిన శ్రీకాంత్, గ్రామ యువకులు గజవేల్లి రాజ్ కుమార్, బుద్ధి రవీందర్, వైద్య సిబ్బంది, అంగన్వాడి, ఆశావర్కర్లు, సీఏలు, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడు మక్బూల్ హుస్సేన్



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రామక్కపేట గ్రామంలో గురువారం కుల మతాలకు అతీతంగా ఆంజనేయ స్వాములకు దుబ్బాక మండలం బీఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడు మక్బూల్ హుస్సేన్ బిక్ష ఏర్పాటు చేసి సేవలో పాల్గొని స్వాములతో కలిసి సహాపంక్తి బిక్ష చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హనుమాన్ స్వాములకు బిక్షతో పాటు పండ్లు, పాలు ఏర్పాటు చేయడంతో పాటు వారి ఆశీస్సులు తీసుకోవడం జరుగుతుందన్నారు. కులం మతం భేదం లేకుండా అన్ని దైవదర్శనాలకు ముందు ఉంటానని వారు తెలిపారు. వచ్చే సంవత్సరం దుబ్బాక మండల అన్ని గ్రామాల స్వాములకు రామక్కపేట గ్రామంలో భిక్ష ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సలీం, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి సీఎం ప్రత్యేక శ్రద్ధ

- తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ మండలంలోని దిలాల్ పూర్ గ్రామంలో లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించిన స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేకమైన పూజలు చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతంలో ఉన్న దేవాలయాలను అప్పటి పాలకులు పట్టించుకోలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దేవాలయాల అభివృద్ధి జరుగుతుందన్నారు. దిలాల్‌పూర్ లక్ష్మి నరసింహస్వామి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణలో దేవాలయాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి దేవాలయాలను సుందరంగా తీర్చిదిద్దుతూ గత ప్రభుత్వాలు చేయని ఎన్నో మంచి పనులు చేస్తున్న సీఎం కెసిఆర్‌కు దేవదేవుళ్ల ఆశీర్వాదంతో ఉంటుందన్నారు. సీఎం కెసిఆర్ నేతృత్వంలో బీఆర్ ఎస్ పార్టీ ద్వారా రాబోయే రోజుల్లో భారత దేశంలో ఒక విప్లవాత్మక మార్పులు రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ జెడ్పీటీసీ పంగ మల్లేశం, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, మెదక్ డిసిసిబి డైరెక్టర్ జేజేల వెంకటేశం గౌడ్, సర్పంచ్ దయాకర్ రెడ్డి, నాయకులు రఘుపతి రెడ్డి, రాజేశం, ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



బస్టాండ్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ బస్టాండ్ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని ప్రజ్ఞాపూర్ ప్రజల చిరకాల వాంఛ బస్టాండ్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజ్ఞాపూర్ బస్టాండ్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బస్టాండ్ నిర్మాణ పనులు నాణ్యతతో చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకియోద్దిన్, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, బొగ్గుల చందు, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మార్కెట్ కమిటీ సయ్యద్ మతీన్ ఆర్టీసీ డిఎం అధికారులు కాంట్రాక్టర్ తదితరులున్నారు.



అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఐడిఎబొల్లారం

బీహార్‌కు చెందిన రాజన్, సంధ్య దంపతులు బొల్లారం మున్సిపల్ ప్రాంతంలోని వినాయకనగర్ 14వ వార్డులో నివాసముంటున్నారు. అయితే సంధ్యకు నాలుగో కాన్పులో ప్రసవ సమయంలో బుధవారం మృతి చెందింది. అది తెలుసుకున్న బీజేపీ బొల్లారం మున్సిపల్ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి.. మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి.. పదివేల సాయం చేశారు.



వధూవరులను ఆశీర్వదించిన చంద్రశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-కంగ్టి

మండలంలోని జీర్గితాండ, సాధుతాండాల్లో గురువారం జరిగిన పలు వివాహ కార్యక్రమాల్లో డీసీసి ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని.. వధూవరులను ఆశిర్వాదించి విందులో పాల్గొన్నారు. అనంతరం ఆయన్ను పలువురు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ విఠల్ రెడ్డి, పరశురాం, వెంకట్, రాములు నాయక్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-జోగిపేట

పారిశుధ్య కార్మికులకు సీఎం కేసీఆర్ రూ.1000 వేతనం అదనంగా పెంచినందుకు.. కేసీఆర్ చిత్రపటానికి ఆందోల్ జోగిపేట పుంపాలక సంఘంలో గురువారం పాలభిషేకం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ గూడెం మల్లయ్య వైస్ చైర్మెన్ ప్రవీణ్ కుమార్, కమి షనర్ తిరుపతి, మాజీ కౌన్సిలర్ పులుగు గోపాల్‌రావు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

18వ రోజుకు వీఓఏల సమ్మె

నవతెలంగాణ-జోగిపేట



ఐకేపీ వీఓఏల చేపట్టిన నిరవధిక సమ్మె గురువారానికి 18వ రోజుకు చేరుకుంది. గురువారం ఈ సమ్మెకు చందంపేట గ్రామ సంఘం అధ్యక్షు రాలు స్వాహప, అంగన్వాడీ టీచర్ పుష్ప, మధ్యాహ్న భోజన పథకం కార్మికురాలు లక్ష్మి తదితరులు మద్దతు ప్రకటించి దీక్షలో కూర్చున్నారు. ఈ కార్య క్రమం లో ఐకేపీ వీఓఏల అధ్యక్షులు మల్లన్న, వీఓఏలు ఆంజనేయులు, విజ య సునీత సువర్ణ లక్ష్మి పహీమ్, లాయక్,సుప్రియ, అఫ్సర్, మానస, బాల య్య, పోచయ్య అనిత, భాగయ్య, వీరమని వాసవి, అశోక్, అశోక్ పాల్గొన్నారు.

కోయకుంటే ఓ బాధ.. కోస్తే మరోబాధ

- రైతులకు తప్పని తిప్పలు
- ఐకేపీ సెంటర్‌లో సరిపోను సంచుల్లేక

వర్షానికి తడుస్తున్న ధాన్యం



నవతెలంగాణ-జిన్నారం

ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చిన సమయంలో నీటి పాలవడంతో రైతులకే కంటనీరే మిగులుతున్నది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు పంటలన్నీ దెబ్బతినడంతోపాటు.. ధాన్యం కుప్పలు నీట మునిగి అన్నదాతకు తీరని శోకం మిగిల్చింది. వరి పంట కోయకుంటే ఓ బాధ.. కోస్తే మరో బాధ ఉన్నదని రైతులు వాపోతున్నారు.

మండలంలో గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఐకేపీ సెంటర్‌లో సరిపోను సంచులు, టార్పాలిన్ కవర్లు లేకపోవడంతో.. రైతుల ధాన్యం తడిసి ముద్దయింది. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి ధాన్యాన్ని సెంటర్‌కు తీసుకువస్తే.. కండ్ల ముందే ధాన్యం నీటి పాలైందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా పొలాల వద్ద ధాన్యం ఆరబెట్టి సెంటర్‌లకు తరలిద్దామంటే.. సరిపోను సంచులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ అకాల వర్షాలకు పంట దెబ్బతినడంతో పాటు.. చేతికొచ్చిన వడ్లు కూడా నీటి పాలవుతున్నాయని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరుతున్నారు. సెంటర్‌కు వచ్చిన ధాన్యానికి ఎలాంటి ప్రమాదం లేదనే భరోసాని ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఐకేపీ బృందాలు కూడా రైతులు సరైన విధంగా రైతులకు సూచనలు చేస్తూ.. సాంకేతిక పరమైన అంశాలు అర్థమయ్యే విధంగా వివరించాలని కోరుతున్నారు.

సీసీరోడ్డు మీద వాటర్ ఫిల్టర్ నిర్మాణం

నవతెలంగాణ-కొండాపూర్



మండల పరిధిలోని గంగారంలో సీసీరోడ్డు మీద వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపడుతూ.. గ్రామ సర్పంచ్ నరసింహులు ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నాడని.. అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పలువురు గ్రామస్తులు గురువారం ఎంపీడీవోకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. తమ గ్రామంలో రెండేండ్ల క్రితం ఆర్డబ్ల్యూఎస్ ద్వారా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ఉందని.. ఆ ప్లాంట్ నిరుపయోగంగా ఊరి బయట నిర్మించారన్నారు. అయితే సర్పంచ్ ప్రయివేటు వ్యక్తులతో చేతులు కలిపి మరో వాటర్ ప్లాంట్‌ను సీసీరోడ్డు మీదనే నిర్మిస్తున్నారని ఆరోపించారు. కాబట్టి ఆ సర్పంచ్‌పై తగిన చర్యలు తీసుకోవాలని.. చెక్ పవర్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రూ.20 లక్షల సీసీరోడ్డు, ఎన్ఆర్ ఈజీఎస్ నుంచి పదిలక్షల సీసీరోడ్డు, గ్రామపంచాయతీ బిల్డింగ్ నిర్మాణం కొరకు సాంక్షన్ అయిన పనులన్నింటిని గాలికి వదిలేస్తూ.. ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారన్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రామచందర్,7 వార్డ్ మెంబర్ భాస్కర్, సత్తయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



నవతెలంగాణ-సంగారెడ్డి

మొగుళ్ల చెరువు వద్ద గురువారం ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్టు సంగారెడ్డి రూరల్ సీఐ శివలింగం తెలిపారు. ఆయన చెప్పిన వివరాల ప్రకారం.. కలబ్ గూర్ గ్రామశివారులో గల మొగుళ్ళ చెరువు వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కుళ్ళిపోయిన స్థితిలో లభ్యమైంది. మృతుడి వయస్సు 30 నుంచి 35 ఏండ్ల మధ్య ఉంటుందని.. నలుపు రంగు ఫుల్ షర్ట్, నలుపు రంగు పాయింట్, ఎర్రని మొలితాడు, మెడకు జంజరముల ఉన్నదన్నారు. కాగా మృతదేహాన్ని బట్టి చూస్తే.. అతడు 15 రోజుల క్రితం చనిపోయి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. కాగా గ్రామ వీఆర్ఏ నీరుడు మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు. మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి సంగారెడ్డి మార్చరీలో భద్రపరిచామన్నారు. ఎవరైనా గుర్తు పడితే 8712656719, 8712656746, 891978 5080 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

జిల్లా లీగల్ సెల్ కో కన్వీనర్‌గా నవీన్

నవతెలంగాణ-నంగునూరు



సిద్దిపేట జిల్లా బీజేపీ లీగల్ సెల్ కో కన్వీనర్‌గా నంగునూరు మండల కేంద్రానికి చెందిన శనిగరం నవీన్ కుమార్ ఎంపిక య్యారు. గురువారం సిద్దిపేట బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శనిగరం నవీన్ కుమార్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు న్యాయ పరమైన సమస్యలపై అండగా ఉంటానని పేర్కొన్నారు. తనకు బాధ్యతను అప్పగించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డికి, బీజేపీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల బీజేపీ అధ్యక్షులు బెదురు కుమారస్వామి, చిన్నకోడూరు మండల అధ్యక్షులు పిట్ల పర్శరాములు, సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షులు మల్లమ్మగారి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహంకాళమ్మ గుడి నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలోని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మహంకాళమ్మ గుడి నిర్మాణానికి రెడ్డి సంఘం సభ్యులు గురువారం భూమి పూజ చేసి గుడి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు చల్లారం రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు చల్లారం విష్ణువర్ధన్ రెడ్డి, కమిటీ అధ్యక్షులు ఎల్లారెడ్డి, ఉపాధ్యక్షులు దామోదర్ రెడ్డి, సంఘం సభ్యులు మల్లారెడ్డి, బాపురెడ్డి, నరసింహ్మా రెడ్డి ,గాల్ రెడ్డి నారాయణరెడ్డి, భీమ్ రెడ్డి, నవీన్ రెడ్డి, రజనీకర్ రెడ్డి నాగిరెడ్డి, శ్రీధర్ రెడ్డి పురోహితులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



తొమ్మిదో వార్డులో అభివృద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని 9వ వార్డులో పట్టణ ప్రగతి ప్రత్యేక నిధులు రూ.11 లక్షలతో నూతనంగా నిర్మించునున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి వార్డు కౌన్సిలర్ శివలక్ష్మి సత్యం గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రస్తుత కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, మున్సిపల్ కౌన్సిలర్లు ఇంద్ర మోహన్ గౌడ్, చౌదరి ప్రకాష్, విద్యాసాగర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు కోడూరి అంజయ్య, నాయకులు సత్యం గౌడ్, అర్జున్ గౌడ్, మున్సిపల్ ఏఈ రాజేష్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-జోగిపేట

మేడే వారోత్సవాలలో భాగంగా జోగిపేట పట్టణంలో నిర్వహించిన ఆటా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గురువారం రాత్రి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. సాయిలు చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. ఆందోల్ సీపీఐ(ఎం) డివి జన్ కార్యదర్శివిద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు..



పేదింటి పెండ్లికి సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారానికి చెందిన చిట్కుల మంజుల, శ్రీనివాస్ దంపతుల కుమారుడు భానుచందర్ వివాహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నేత నీలం మధు ముదిరాజ్ పుస్తె మెట్టలు సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎమ్ఆర్ ప్రతినిధులు జిన్నారం మాజీ ప్రాదేశిక నియోజ కవర్గం సభ్యులు పుట్టి భాస్కర్, సాయిరెడ్డి, జె.దుర్గయ్య, వి. సుదర్శన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



మల్లికార్జున్‌కు ఆరేపల్లి సన్మానం

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని రాసూరి మల్లికార్జున్ దళితుల సమస్యలపై చేస్తున్న పోరాటాలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న పురస్కారం అందజేసిన విషయం విధితమే. గురవారం మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ దళిత రత్న పురస్కార గ్రహీత రాసూరి మల్లికార్జున్‌ను శాలువా కప్పి సన్మానించి అభినందించారు.

నేటి నుండి ఎల్.బంజేరుపల్లిలో కంటి వెలుగు

నవతెలంగాణ-తొగుట: ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకోవాలని వైద్య అధికారి డాక్టర్ రాధకిషన్ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఎల్.బంజేరు పల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరం ప్రారంభమవుతుందన్నారు.ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం, సోమ వారం, మంగళవారం మూడు రోజుల పాటు కంటి పరీక్షలు నిర్వహిస్తామన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి సమస్యలు పరిస్కారం కోసం పరీక్షలు చేసుకోవలనున్నారు.

సమగ్రాభివద్దే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-జిన్నారం : సమగ్రాభివద్దే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని, ప్రజోపయోగ పథకాలతో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలకు నేడు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన జిన్నారం రైతు వేదిక వద్ద గురువారం ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో భాగంగా రూ.15లక్షల విలువ గల కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు డి.రవీందర్ గౌడ్, జిన్నారం తాసిల్దార్ దశరథ్ సింగ్ రాథోడ్ పాల్గొన్నారు.

గజ్వేల్ అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం

నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంతో పాటు జిల్లా అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యమని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని 175 గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. కొండపోచమ్మ, మల్లన్న సాగర్ ప్రాజెక్టుల నిర్మాణంతో రైతులు సాగు నీటి ఇబ్బంది లేకుండా చేశారన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్: నారాయణరావుపేట మండల పరిధిలోని గుర్రాల గొంది గ్రామంలో అంగరంగ వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి ప్రథమ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీటీసీ ఆకుల హరీష్, ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, మల్లేశం, ముత్యం, శ్రీనివాస్, చంద్రారెడ్డి , రమేష్, కనకయ్య పాల్గొన్నారు.

పుస్తె మట్టెల పంపిణీ

నవ తెలంగాణ- సిద్దిపేట : కాచం భాగ్యలక్ష్మి- యాదగిరి సహకారంతో నిరుపేద కుటుంబానికి చెందిన రమ్య వివాహం సందర్భంగా పుస్తె మట్టెలు, చీర బహుకరించడం జరిగిందని వాసవీక్లబ్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో అరవపల్లి హరికిరణ్, కార్యదర్శి చకిలం రవి, రావులపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిరావాలి

నవతెలంగాణ - నిజాంపేట: జాతీయ మాల మహానాడు రాష్ట్ర నాయకత్వంలో మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లిలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బేరి ఈశ్వర్ మాజీ సర్పంచ్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన 25 అడుగుల విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమానికి ఈ నెల 7వ తేదీన తరలి రావాలని తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు కోఆర్డినేటర్ రేఖం శ్రీరాములు మెదక్ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు కల్లూరు సంజీవ్ కోరారు. ముఖ్య అతిథులుగా ప్రజాయుద్ధనౌక గద్దర్, జాతీయ అధ్యక్షులు డాక్టర్ అద్దంకి దయాకం తదితరులు హాజరు కానున్నారని తెలిపారు.

కార్యకర్తలకు పార్టీ అండ

నవ తెలంగాణ -గజ్వేల్ : బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. గురువారం సీఎం మినీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని 20వ వార్డుకు చెందిన మహమ్మద్ నిజాముద్దీన్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు. నిజాం సతీమణికి 2 లక్షల రూపాయల బీమా చెక్కును అందించినట్లు ఆయన తెలిపారు. మొహమ్మద్ నిజాముద్దీన్ కు బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున బి ఆర్ ఎస్ పార్టీ నుండి 2 లక్షల ప్రమాద బీమా చెక్కును మృతునీ భార్య ఆబేధా బేగం కు అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎంసీ రాజమౌళి, వైస్ చైర్మన్ జకీయొద్దిన్, వార్డ్ కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మతిన్, నాయకులు గుంటూకు రాజు తదితరులున్నారు.

సమష్టి కృషితో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్ : జర్నలిస్టుల సమష్టి కృషితో సమస్య లు పరిష్కారం అవుతాయని డిడబ్ల్యూజేఎస్ జిల్లా అధ్యక్షులు రాజలింగం అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని అపోలో ఒకేషనల్ కళాశాలలో డిడబ్ల్యూజేఎస్ వార్షికోత్సవ డివిజన్ స్థాయి సమావేశం డివిజన్ అధ్యక్షులు బోడుమల్ల సంపత్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా అడ్వైజర్ ప్రసాద్, పి ఆర్ ఓ నర్సన్న, డివిజన్ అధ్యక్షులు బోడుమల్ల సంపత్, ఉపాధ్యక్షులు జాకబ్, కోశాధికారి జాల శ్రీనివాస్, సావుల శ్రీనివాస్, గడిపే నర్సింగరావు, గడిపే సతీష్, లింగాల ప్రవీణ్, పోడిశెట్టి కుమార్, కమలాకర్, జితేందర్, శ్రీనివాస్, నవజీవన్, సావుల వేణు పాల్గొన్నారు.

రైతుల పక్షాన నిలబడితే కక్ష సాధింపా?

డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

నవ తెలంగాణ- గజ్వేల్

ఆకాల వర్షానికి పంట నష్టపొయిన రైతులకు పరిహా రాన్ని చెల్లించాలని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయా లని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏ గోండస్వామి అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞా కేంద్రం నుంచి సెక్రటేరియట్‌కు బయలుదేరిన రిటైర్డ్ అధికారి ఆకునూరి మురళి, ప్రొపెసర్ కొందండరామ్, డీబీఎఫ్ జాతీయ కా ర్యదర్శి పి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, నాయకు లు రవి, కిరణ్, నాయకులు మీర సంఘమిత్ర, నేత నాగన్నలను అక్రమ అరెస్టును దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. ప్రశ్నించే తత్వాన్ని అణిచివేయాలని చూస్తున్న ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతుల వరిధాన్యానికి మద్దతు ధర ప్రకటించి, తడిసిన ధాన్యాన్ని యుద్ధ పాతిపాధికన కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. అరెస్టు చేసిన నాయకులందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

నవ తెలంగాణ రాయపోల్: ప్రజా ఉద్యమాలు, పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ఉద్యమకారులను, ప్రజాసంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్ అన్నారు.





రాష్ట్రంలో గత కొద్ది రోజుల నుంచి అకాల వర్షాలు కురవడం వల్ల పంటలు చాలా దెబ్బతిన్నాయని, తడిసిన ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారాన్ని చెల్లించాలని కోరుతూ సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి సచివాలయం వరకు పాదయాత్రగా బయలుదేరిన రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి, ప్రొపెసర్ కోదండరామ్, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, రాష్ట్ర మహిళా కార్యదర్శి పులి ఆర్ఎస్వ్వి, నాయకులు రవి, కిరణ్, ఎన్ఏపిఎం నాయకులు మీర సంఘమిత్ర, టీవీవి నేత నాగన్నలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రైతుల మేలు కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అరెస్టు చేయడం బాధాకరమన్నారు. తక్షణమే వీరి అందరినీ విడుదల చేయాలని, ధాన్యాన్ని కొనుగోలు చేసి, నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ దుబ్బాక రూరల్: తెచ్చుకున్న తెలంగాణలో అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్ అన్నారు. గురువారం దుబ్బాక మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులకు పరిహారాన్ని చెల్లించాలన్నారు. ని తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుండి సెక్రటేరియట్ కు బయలుదేరిన మాజీ ఐఏఎస్అధికారి ఆకునూరి మురళి, ప్రొపెసర్ కోదండరామ్, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, రాష్ట్ర మహిళా కార్యదర్శి పులి కల్పన,ఆర్ఎస్వీ నాయకులు రవి,కిరణ్, ఎన్ ఏపీఎం నాయకులు మీర సంఘమిత్ర,టీవీవీ నేత నాగన్న లను అక్రమ అరెస్టు చెయ్యడం దళిత బహుజన ఫ్రంట్ తెలంగాణ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.తక్షణమే విరి అందరినీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ధాన్యాన్ని కొనుగోలు చేసి, నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ఢిల్లీకి చాటిన సీఎం కేసీఆర్

నవతెలంగాణ-తొగుట

నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవా న్ని ఢిల్లీ వరకు చాటిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జీడిపల్లి రామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఢిల్లీలో బీఆర్ఎస్ పార్టీ జాతీయ కార్యాలయం ఆవిర్భావం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీ అంటే గులాబీ కండువా, తెలంగాణ నినాదం అంటే కొంతమంది చులకనగా చూసేవారని, అలాంటి వారందరూ నేడు గులాబీ కండువా వెంట తిప్పుకుంటున్న ఘనత టీఆర్ఎస్ పార్టీకే చెల్లుతుందన్నారు.

ఉచిత నోట్ పుస్తకాలు పంపిణీ నిర్ణయంపై హర్షం

నవ తెలంగాణ- గజ్వేల్

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఈ సంవత్సరం నుండి ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు వి.సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు కనీసం నోటు పుస్తకాలు కొనలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నోటు పుస్తకాలు ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయం పేద విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు నిర్వహించాలన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని ఇటీవల మరణించిన పలు మృతుల కుటుంబాలను కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా అక్కన్నపేట మండలం రామవరం గ్రామంలో మృతి చెందిన బొమ్మ ఐలమ్మ కుటుంబాన్ని, కల్వల మల్లారెడ్డి కుటుంబాన్ని, రేగొండ గ్రామంలో ముల లక్ష్మి కుంటుబికులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, అక్కన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, అక్కన పేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంక చందు, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఐలయ్య, డైరెక్టర్ బండి కుమార్, గుడాటి పల్లి సర్పంచ్ బద్దం రాజిరెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

నవతెలంగాణ ములుగు

యావపూర్ గ్రామం పదో తరగతి బ్యాచ్కు చెందిన కమ్మరి బ్రహ్మాచారి కొన్ని రోజుల కిందట హఠాత్ మరణం చెందారు. విషయం తెలుసుకున్న మిత్రులు బ్రహ్మాచారి కుటుంబాన్ని పరామర్శించి రూ.91 వేలు అందజేసి మనవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అతని స్నేహితులు మాట్లాడుతూ చిన్న వయసులో మిత్రుడిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. వర్గల్ జడ్పీహెచ్‌లో (1989-1990)10వ తరగతి వరకు చదివి అందరితో కలుపుగోలుగా ఉండేవాడని గుర్తు చేసుకున్నారు. స్నేహితుని కుటుంబానికి అన్నివిధలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ గౌడ్ కర్ణాకర్ గౌడ్ లక్ష్మన్ యతీష్ గౌడ్ మరియు సహచర మిత్రులు పాల్గొన్నారు

కొనుగోలు కేంద్రం పరిశీలన

నవతెలంగాణ-తొగుట

అకాల వర్షాలు కురుస్తున్న సందర్భంగా కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించామని తహసీల్దార్ మహ మ్మద్ జహీర్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో మార్కెట్ యార్డులో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం మగ్దుం అలీ తో కలిసి పరిశీలించారు. ఎపిఎం మగ్దుం అలీ,ఆర్ఐ అశోక్ రాజు,మార్కెట్ సిఓ సునీల్ తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

నవ తెలంగాణ మిరు దొడ్డి

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగు తుందని అఖిలభారత హనుమత్ దీక్ష పీఠాధిపతులు దుర్గాప్రసాద్ స్వామీజీ అన్నారు. మిరుదొడ్డి మండలం ఆరపల్లి గ్రామంలో హనుమాన్ దీక్ష మాల ధారణ స్వాముల ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయ ణం, శ్రీరామ జయరామ జయజయరామ నామ సం కీర్తన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఆశ్రమం నుండి ఆరేపల్లి భక్తాంజనేయ ఆలయం వరకు శోభయాత్రను నిర్వహిం చారు. అనంతరం ఆలయంలో స్వామికి చందనోత్స వం, పుష్పాలంకరణ, సుదర్శన యజ్ఞ కార్యక్రమాలు నిర్వ హించారు. అనంతరం దుర్గాప్రసాద్ స్వామీజీ మాలా ధారణ భక్తులను ఉద్దేశించి ప్రవచనాలను అందజేశారు. మాలాధారణ భక్తులు నిబంధనలకు లోబడి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహించుకోవాలన్నారు. ప్రకృతిలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రకృతి సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. భక్తి భావంతోనే మోక్ష ప్రాప్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు రాజ పున్నయ్యశర్మ, చంద్రశేఖర శర్మ, రమేష్ శర్మ, మాలాధారులు భక్తులు పాల్గొన్నారు.

రేబర్తిలో గురువుకు స్వాగతం

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామంలో జరగనున్న బొడ్రాయి ప్రతిష్ట వారోత్సవాల నిర్వహణకు గుర్రంపై గ్రామానికి చేరుకున్న దేశ గురువుకు గురువారం గ్రామ సర్పంచ్ నాంపల్లి సవిత చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో శుక్రవారం ఉదయం 4 గంటలకు బొడ్రాయి ప్రతిష్టాపనకు భూమి పూజ నిర్వహించినట్లు ఆమె తెలిపారు ప్రతిష్టాపనకు భూమి పూజ నిర్వహించిన అనంతరం ఈనెల 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు బొడ్రాయి ప్రతిష్టాపనకు వివిధ పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు ఈనెల 12న బొడ్రాయి ప్రతిష్టాపన జరుపనున్నట్లు ఆమె తెలిపారు కార్యక్రమంలో ఉపసర్పంచ్ డాకూరి లక్ష్మీ వెంకట్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

దేవాలయం అభివృద్ధికి కృషి

నవ తెలంగాణ -గజ్వేల్

లక్ష్మి నరసింహ స్వామి జయంతి సందర్భంగా గురువారం వర్గల్ మండలం శ్రీ లక్ష్మీనరసింహ దేవస్థానం వెళ్లి దర్శించుకున్నట్లు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మూడో వార్డు కౌన్సిల్ సభ్యులు మరికంటి వరలక్ష్మి కనకయ్య తెలిపారు. లక్ష్మీనరసింహ దేవస్థానం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. లక్ష్మీనరసింహ దేవస్థానం అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లేశం, శ్రీనివాస్, రాజు, శ్రీధర్, పూదరి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

కోతకు వచ్చిన వరి పొలాల్లోకి నీరు



నవతెలంగాణ కొమురవెల్లి

మిషన్ భగీరథ ట్రయల్ రన్ నీటిని వదలడంతో కోతకు వచ్చిన వరి పంట పొలాల్లోకి చేరి తీవ్ర నష్టం జరిగింది. గురువారం జనగామ వెళ్లే మిషన్ భగీరథ ట్రయల్ రన్ నీటిని రాజీవ్ రహదారి హొటల్ వన్, టెస్టింగ్ పాయింట్ పంపు వద్ద నీటిని వదలడంతో గౌరాయపల్లి శివారులో ఉన్న పంట పొలాలు నీట మునిగాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు నిన్న మొన్నటిదాకా వర్షాలతో సతమతమైతే.. ఇప్పుడేమో పంట పొలాల్లోకి నీరు చేరి కోతలు కోయకుండా పంటలన్నీ నీటిమయమయ్యాయని, అధికారుల అనాలోచిత పనులకు తాము పంటలను నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంట పొలాల్లోకి నీరు చేరిన రైతులు నరేడ్ల బాల్ రెడ్డి, కనుక రెడ్డి, యాదిరెడ్డి, వల్లాద్రి అంజిరెడ్డి, నరెడ్ల కిస్టా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.